తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

ఆదివారం
24 ఆగస్టు 2025

పేజీలు : 10


## ఆధ్యాత్మిక వాతావరణంలో గణేష్ ఉత్సవాలు

- పర్యావరణహిత విగ్రహాలనే ప్రతిష్టించాలి : జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య
- డీజే సౌండ్లు నిషేధం : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 23 (జనం సాక్షి)**
జిల్లాలో గణేష్ ఉత్సవాలను ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్‌ల ఆధ్వర్యంలో జిల్లా అధికారులు, పోలీస్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాలు శాంతి యూత వాతావరణంలో జరగాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటించి జిల్లా ప్రతిష్ట పెంచేలా వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. గణేష్ మండపాల ఏర్పాటులో జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాల కారణంగా విద్యుదాఘాతం బారిన పడకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండపాలకు విద్యుత్ కనెక్షన్లు తప్పనిసరిగా ట్రాన్స్‌కో సిబ్బందిచే పొందాలని, షార్ట్ సర్క్యూట్‌లను నివారించే పరికరాలు అమర్చుకోవాలని తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, ప్రజలకు అసౌకర్యం లేకుండా మండపాలను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.

**పర్యావరణహిత విగ్రహాలనే ప్రతిష్టించాలి**
పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మట్టితో చేసిన విగ్రహాలనే వినియోగించాలని, వాతావరణ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు. వినాయక నిమజ్జన




కార్యక్రమాల రోజుల్లో జిల్లా అధికారులందరూ అత్యంత అప్రమత్తంగా ఉండి విధుల్లో జాగ్రత్తగా పాల్గొని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు సరిపడా క్రేన్లు, గజ ఈతగాళ్లు, అంబులెన్స్, తాగునీరు, బారికేడింగ్, లైటింగ్, పారిశుధ్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.

**సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాలతో నిఘా : ఎస్పీ పరితోష్ పంకజ్**

సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని, ప్రతి మండప నిర్వాహకులు కూడా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. డీజే సౌండ్లను నిషేధించామని, భక్తి గీతాలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కలెక్టర్ ఉమా హారతి, డీఆర్‌ఓ పద్మజ రాణి, మున్సిపల్ అధికారులు, విద్యుత్ శాఖ, పోలీస్, రెవెన్యూ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై విశ్వాసం పెంచాలి

**నాగర్ కర్నూల్ జిల్లా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**ఉప్పునుంతల, ఆగస్టు 23 (జనం సాక్షి)**
గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా, వైద్యులు స్థానికంగానే ఉంటూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వైద్యులను ఆదేశించారు. శనివారం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ఉప్పునుంతల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఔషధ నిల్వలు, వార్డుల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై ప్రజలకు నమ్మకం పెరిగేలా వైద్యులు సమయపాలనతో మెరుగైన వైద్య సేవలు అందించాలి అని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వైద్యులు స్థానికంగానే ఉండి రోగులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కలెక్టర్ సైతం తన బీపీని ఆరోగ్య కేంద్రంలోనే చెక్ చేయించుకున్నారు.

అనంతరం కలెక్టర్ రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రోజువారీ ఓపి, ప్రసవాల వివరాలు, సాధారణ ప్రసవాల వివరాలతో పాటు భవిష్యత్తులో అంటువ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు కావలసిన మందులు సమృద్ధిగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని, ముఖ్యంగా మహిళలు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. సమస్యలు ఉంటే వైద్య అధికారులను సంప్రదించాలని, వారు పరిష్కారం చూపుతారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వైద్యాధికారి సప్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాయక స్వామిని దర్శించుకున్న సమాచార కమిషనర్లు

**శ్రీరంగాపూర్ ఆగస్టు 23 (జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టం 2005 సంబంధించి నలుగురు కమిషనర్లను ఏర్పాటు చేయడమైనది వనపర్తి జిల్లాలో సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి ఆపిల్ అనేకం పెండింగ్లో ఉండిపోయాయి, వాటిని పరిశీలనకు వచ్చిన సమాచార కమిషనర్లు శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో వెలసిన శ్రీ రంగనాయక స్వామిని దర్శించుకున్నారు. కమిషనర్లకు దేవాలయం అర్చకులు పూర్ణకుంభంతో మంగళ వాయిద్యాలతో వారిని సాధారణంగా ఆహ్వానం పలికి రంగనాయక స్వామిని దర్శించుకున్నారు. రంగనాయక స్వామి దేవాలయం చరిత్రను అడిగి అయ్య గార్లు వారికి వివరించారు. ఇంత అద్భుతమైన కలానైపున్యము ఉన్న ఆలయాన్ని పూర్తిగా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమాచార కమిషనర్ వైష్ణవి మోర్ల పీవీ శ్రీనివాసరావు దేశాల భూపాల్ భూ రెడ్డి అయోధ్య రెడ్డి తోపాటు తాసిల్దారు రాజు మురళి గౌడ్ ఎస్ఐ రామకృష్ణ, యుగేందర్ రెడ్డి ఆర్ఐ రాధాకృష్ణ, బాలరాజు, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి వ్యక్తిగత సహాయకుడు జైపాల్ రెడ్డి తండ్రి అకాల మరణం

**- పరామర్శించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ, కలెక్టర్ బాదావత్ సంతోష్**



**ఉప్పునుంతల ఆగస్టు 23 (జనంసాక్షి)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పీఏ) జయపాల్ రెడ్డి తండ్రి అకాల మరణం చెందారు విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్, విద్యా కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేష్ వారి స్వగ్రామం అయిన ఉప్పునుంతల మండలం తిరుమలాపూర్ గ్రామానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ జైపాల్ రెడ్డి తండ్రి మరణం చాలా బాధా కరమని వారి కుటుంబానికి ప్రాగడ సానుభూతి తెలియజేస్తున్నామని అదేవిధంగా వారి పవిత్రమైన ఆత్మ శాంతించాలని కుటుంబానికి ఆ దేవుని ఆశీస్సులు అండగా ఉండాలని ప్రార్థిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమ ంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, స్థానిక మండల పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ సింహాలతో హడలిపోతున్న గ్రామాలు

**రాజాపూర్, ఆగస్టు 23 (జనంసాక్షి) :**
నిత్యం గ్రామాల్లో, నగరాల్లో ఎక్కడ చూసినా శునకాలు గుం పులు, గుంపులుగా కనిపిస్తుం టాయి. ప్రతి రోజు ఎక్కడో ఒక చోట చిన్న పిల్లలపై దాడి, గ్రామస్తులపై దాడి, గొర్రెలు, మేకలపై దాడి చేసిన శునకాలు అని వార్తలు చూస్తునే ఉన్నాం. ఎవైనా సంఘటనలు జరిగిన పుడు మాత్రమే అధికారుల హడావుడి కనిపిస్తుంది. శునకాల నిర్మూలనకు ఎటువంటి చర్యలు లేవని ప్రజలు అంటున్నారు. మండల పరిధిలో చోక్కంపేట్ గ్రామంలో శునకాల గుంపులు చూసి గ్రామస్తులు బయటకు వెళ్ళాలంటే ఇబ్బంది పడుతున్నామని, చిన్నారులను బయటకు పంపాలన్నా భయంగా వుంది అంటున్నారు. గతంలో రాజాపూర్ మండల కేంద్రంలో, తిరుమలాపూర్, మల్లేపల్లి వంటి గ్రామాల్లో గొర్రె పిల్లలపై దాడి చేసి చంపిన సంఘటనలు చాలా ఉన్నాయి. గత జులై నెలలో కుచ్చర్ కల్ గ్రామంలో 14 గొర్రె పిల్లలపై శునకాలు దాడి చేసి చంపిన సంఘటన అందరికి తెలిసిందే. స్థానిక ఎమ్మెల్యే గొర్రెల కాపరికి ఆర్థిక సహాయం అందించిన విషయం తెలిసిందే. కానీ రోజు రోజుకీ పెరుగుతున్న శునకాల నియంత్రణ ఎలా ? దాడులతో నష్ట పోతున్న గొర్రెల యజమానులు, గాయాలతో ఆసుపత్రి పాలవుతున్న ప్రజలను ఎవరు ఆదుకుంటారని ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. రాజాపూర్ మండల పరిధిలో గ్రామాల్లో పెరుగుతున్న శునకాలు సంఖ్యను నియంత్రణ చేసే మార్గం చేపట్టాలని మండల ప్రజలు ఎంపీడీఓను కోరుతున్నారు.



# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం, మిలాద్-ఉన్-నబీ వేడుకలు











**శాంతి కమిటీ సమావేశంలో కలెక్టర్ విజయేందిర బోయి**

**ప్రశాంతంగా,శాంతి యుతంగా వేడుకల నిర్వహణకు గణేష్ ఉత్సవ సమితి, నిర్వాహకులు,సహకరించాలి**

**మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు పోలీస్ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకోవాలి**

**మండపాల వద్ద సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు హితవు: ఎస్.పి డి.జానకి**

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 23 (జనం సాక్షి):** శాంతియుత,ప్రశాంత వాతావరణంలో వినాయక చతుర్థి,నిమజ్జనం, మిలాద్-ఉన్-నబీ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు.వినాయక చతుర్థి,గణేష్ నిమజ్జనం,మిలాద్-ఉన్-నబీ వేడుకలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని (కలెక్టరేట్) కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.. కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి.డి.జానకి అధికారులకు కీలక సూచనలు చేశారు. మిలాద్-ఉన్-నబీ, గణేష్ ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన చర్యలు, అందుబాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి గణేష్ ఉత్సవ కమిటీ, శాంతి కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, మండపాల నిర్వాహకులు పలు ప్రతిపాదనలు చేస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. శాంతియుత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు జరిగేలా తోడ్పాటును అందిస్తామని అన్నారు.కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ, ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని, రోడ్ల మరమ్మతులు, శోభాయాత్ర నిర్వహించే వంటి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో సహృద్భావ వాతావరణంలో ఈ వేడుకలు జరుగుతాయని, ఈసారి కూడా అదే స్ఫూర్తిని ప్రదర్శిస్తూ మత సామరస్యంతో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని, జిల్లా ప్రతిష్టను పెంపొందించాలని అన్నారు. ఈ నెల 27న వినాయక చతుర్థి, సెప్టెంబర్ 5న నిమజ్జన వేడుకలు, నెలవంకను అనుసరించి సెప్టెంబరు 5 లేదా 6వ తేదీన నిర్వహించే మిలాద్-ఉన్-నబీ వేడుక వెంటవెంటనే వస్తున్నందున భద్రతాపరమైన చర్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేడుకల నిర్వహణ సజావుగా జరిగేలా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,ఆర్.డి.ఓ,డి.ఎస్.పి లతో కూడిన అధికారుల కమిటీ పర్యవేక్షణ చేయనున్నట్టు తెలిపారు. నిమజ్జనం చేయు ప్రాంతాల వద్ద రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు విధులు నిర్వహించి నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు,మున్సిపల్ సిబ్బంది పంచాయతీలు,నిమజ్జన ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు..ఆర్ అండ్ బి అధికారులు క్రేన్ ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రథమ చికిత్స,అంబులెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. నిమజ్జనం రోజున గణేష్ విగ్రహాలు రవాణా కొరకు నిమజ్జన ప్రాంతాలకు వాహనాలు ఏర్పాటు చేయాలని ట్రాన్స్పోర్ట్ అధికారిని ఆదేశించారు. ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్ట్ షాప్ లు మూసివేయాలని ఆదేశించారు.మిషన్ భగీరథ,మున్సిపల్ అధికారులు త్రాగు నీరు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అగ్నిమాపక శాఖ అగ్ని ప్రమాదం సంఘటనలు జరిగితే ముందు జాగ్రత్యగా అగ్నిమాపక వాహనంతో సిద్ధంగా ఉండాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల వద్ద మత్స్య శాఖ గజ ఈత గాళ్ళ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఎస్.పి. డి.జానకి మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు పోలీస్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ తరపున బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మండపాల వద్ద నిర్వాహకులు సి.సి.కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు. వర్షాలు కురుస్తున్నందున మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరు కూడా విద్యుదా ఘాతం బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మంటపాల వివరాలను ట్రాన్స్ కో అధికారులకు తెలియజేసి, ఆ శాఖ సిబ్బంది ద్వారానే పవర్ వైర్లు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు, ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు. షార్ట్ సర్క్యూట్ వంటి వాటిని నిరోధించే ఉపకరణాలను ఎం .సి.పి ని అమర్చుకోవాలని హితవు పలికారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి,అదనపు ఎస్.పి.రత్నం,డి.పి.ఓ.పార్థ సారథి,ఆర్.డి.ఓ నవీన్,డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శంకరాచారివి హెచ్.పి అధ్యక్షులు మధ్య యాదిరెడ్డి,ఏం. ఐ.ఎం.అధ్యక్షులు ఎం. ఏ. హాది, మున్సిపల్ కమిషనర్లు వివిధ శాఖల అధికారులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## జీవో 28 ప్రతులు దహనం

**మల్దకల్ ఆగస్టు 23(జనంసాక్షి) :** టీఎస్ సీపీఎస్ ఈయూ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శనివారం జోగులాంబ గద్వాల జిల్లా గౌరవ అధ్యక్షులు కే బుచ్చన్న ఆధ్వర్యంలో మల్దకల్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో జీవో 28 ప్రతులను దహనం చేశారు. బుచ్చన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయులకు సి.పి.ఎస్.విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించుకునే సువర్ణ అవకాశాన్ని కాలరాస్తూ కనీసం ఉద్యోగులతో గానీ ఉద్యోగ సంఘాలతో గాని చర్చించకుండా నిరంకుశ ధోరణితో ఆనాటి టీఆర్ఎస్ ప్రభుత్వం ఆగస్ట్ 23, 2014 న జివో 28 తీస్తూ మేము సి.పి.ఎస్. విధానంలోనే కొనసాగుతామని దాదాపు ప్రస్తుత రెండు లక్షల పై చిలుకు ఉద్యోగులకు జీవిత చరమాంకంలో ఆర్థిక భద్రత లేకుండా నట్టేట ముంచింది అని తెలిపారు. పిఎఫ్ఆర్డిఏతో చేసుకున్న ఆ ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ ఆగస్ట్ 23 ను ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట చీకటి దినంగా భావించి మండల వ్యాప్తంగా ప్రతి పాఠశాలలోను ఆఫీస్ లలో ఉద్యోగులు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున బ్లాక్ రిబ్బన్లతో డ్యూటీలకు అటెండ్ అయి జివో 28 ప్రతులను దహనం చేసి సి.పి.ఎస్. విధానం పై వ్యతిరేకతను తెలిపారు. తాసిల్దార్ ఝాన్సీరాణి, సీపీయస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సూర్య ప్రకాష్ రెడ్డి, రెహమాన్, మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, బజారన్న,ఆర్ ఐ కరీం,పంచాయితీ సెక్రటరీల సంఘం జిల్లా అధ్యక్షులు ఖజమీర్,తపస్ బాధ్యులు క్రాంతి కుమార్, మల్లేష్ ,రెవెన్యూ అధికారులు, అగ్రికల్చర్ అధికారులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ (ఆర్ట్స్ అండ్ కామర్స్) కళాశాలకు సంబంధించిన

## మైదాన స్థలాన్ని తిరిగి కళాశాలకి అప్పగించాలి

**- కళాశాలకు రోడ్డును నిర్మించాలి**

**- ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారుబాబు**



**నాగర్ కర్నూల్, ఆగస్టు 23(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ (ఆర్ట్స్ అండ్ కామర్స్) కళాశాలను సందర్శించడాని వచ్చిన ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డికి ఏబీవీపీ ఆధ్వర్యంలో వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎబివిపి నాయకులు డిగ్రీ కళాశాలకు సంబంధించిన మైదాన స్థలాన్ని తిరిగి కళాశాలకు అప్పగించేలా చూడాలని అలాగే కళాశాలకు సీసీ రహదారిని 30 మీటర్ల రోడ్డు నిర్మిం చాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబంధించిన మైదాన స్థలాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమించు కోవడం జరిగిందని, కళాశాలకు మైదానం లేక విద్యార్థులు క్రీడలు ఆడటానికి స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని,అలాగే కళాశాలకు వెళ్లే దారి మట్టి దారి కావడంతో వర్షం పడి గుంతల మయంగా మారి విద్యార్థులు రాకపోకలకు ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను పరిష్కరించాలని ఏబీవీపీ విజ్ఞప్తి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్ కుమార్, జిల్లాకేలో భారత్ కన్వీనర్ రమేష్, నగర సంయుక్త కార్యదర్శి మల్లేష్ యాదవ్, కళాశాల ప్రెసిడెంట్ శివ, భరత్, నిశాంత్, మున్న, ప్రసాద్, బాలకృష్ణ, రాము, విద్యార్థులు ఏబీవీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆధునిక సాంకేతికత పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలి

## డీఏవో. దేవ్ కుమార్



**చిలప్ చేడ్, ఆగస్టు 23 (జనంసాక్షి) :**
వ్యవసాయంలో నూతనంగా వస్తున్నటువంటి ఆధునిక సాంకేతికత పరిజ్ఞానాన్ని రైతులు అలవర్చుకోవాలని అప్పుడే రైతుల పెట్టుబడి ఖర్చులు తగ్గి అధిక పంటల దిగుబడి పెరిగి అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ అధికారి.దేవ్ కుమార్ అన్నారు. ఆయన శనివారం నాడు చిలప్ చేడ్ మండలంలోని సోమక్కపేట గ్రామంలో రైతులకు నానో యూరియా వాడకంపై అవగాహన కల్పించారు. నానో యూరియా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేయబడినటువంటి ప్రత్యేక రకమైన ద్రవరూపమైన ఎరువు అన్నారు దీనివల్ల మొక్కల రంధ్రాల ద్వారా పోషకాలు నేరుగా మొక్కలోకి వెళ్లడం ద్వారా పంటలు దిగుబడిపై గణనీయమైన సానుకూల ప్రభావం చూపే అవకాశం ఉంది.

క్షేత్రస్థాయిలో రైతులు మోతాదుకు మించి ముఖ్యంగా రసాయన ఎరువులు అయినటువంటి యూరియాను మోతాదుకు మించి వాడడం ద్వారా నేల కాలుష్యంతో పాటుగా రైతులకు పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయని, అదే విధంగా సాంప్రదాయ పద్ధతిలో గుళికల రూపంలో వేసినటువంటి ఎరువుల్లో కేవలం 30 నుంచి 40 శాతం మాత్రమే పంట తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

మిగతా ఎరువులు వృధాగా పోయే అవకాశం ఉంటుంది ఈ నానో టెక్నాలజీ ద్వారా తయారు చేసిన నానో యూరియా విధానంలో పత్ర రంధ్రాల ద్వారా నత్రజని ఎరువులు మొక్కలకు 70 నుంచి 80 శాతం సంగ్రహించడం ద్వారా చెరువుల వినియోగ సామర్థ్యం పెరిగి రైతుకు పంట దిగుబడిలో మంచి ప్రభావం చూపుతోందన్నారు ముఖ్యంగా రైతుకు అతి తక్కువ ఖర్చుతో ఈ ద్రవరూప ఎరువులు వాడడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయన్నారు సాంప్రదాయ యూరియా కంటే చాలా తక్కువ మోతాదులో అవసరం అవుతుంది కనుక నత్రజని లీచింగ్ నీటి కాలుష్యం గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలను తగ్గిస్తుంది నానో యూరియాను ఎకరాకు ఒక బాటిల్ 500 మి.లీ పిచికారి చేయాలి.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై వ్యవసాయ శాఖ ద్వారా క్షేత్రస్థాయిలో విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఏఓ దేవ్ కుమార్, ఏవో రాజశేఖర్ గౌడ్, ఏఈఓ లు కృష్ణవేణి, అనిత,రైతులు శ్రీనివాస్ రెడ్డి, మధు యాదవ్,పాండ్యా , ప్రభు, నర్సింగ్,శంకరయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల పనితీరు బేస్

**చిన్న శంకరం పేట, ఆగస్ట్ 23(జనం సాక్షి)**
మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల బోధనను పరిశీలించారు. తెలుగు ఇంగ్లీష్ బాగా రాయాలని విద్యార్థులకు సూచించారు. రికార్డులను తనిఖీ చేశారు. టాయిలెట్లను శుభ్రపరచాలని ఉపాధ్యాయునికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, నజియా సుల్తానా, రోజా పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి

### - ఆర్డీవో రమాదేవి



**చిన్నశంకరంపేట ఆగస్టు 23(జనం సాక్షి)**
దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆర్డీవో రమాదేవి అన్నారు. చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను వెను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రభుదాస్, ఆర్ఐ రాజు తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ఐ స్టోర్‌ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ



**నాగర్ కర్నూల్, ఆగస్టు23(జనంసాక్షి):**
నాగర్క ర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఐపీఎస్ ఓల్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్ నందు ఆర్ఐ స్టోర్‌ని, ఓల్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోల్ లైట్స్‌ని శనివారం ప్రారంభించారు. ఆర్ఐ స్టోర్ నందు ఆర్మ్డ్‌రిజర్వ్ ఫోర్స్‌కి సంబంధించిన వివిధ రకాల పోలీస్ సామగ్రిని భద్రపరిచి ఏమైనా అత్యవసర అవసరమున్నప్పుడు వాటిని ఉపయోగిస్తారు. ఆర్ఐ జగన్, నాగర్ కర్నూల్ ఎస్సై గోవర్ధన్, ఆర్ఎస్ఐలు గౌస్ పాషా, కళ్యాణ్, ప్రశాంత్, శివాజీ లతోపాటు ఏఆర్ సిబ్బంది దాదాపుగా 50 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## ప్రతి చిన్నారికి సంపూర్ణ టీకాకరణే లక్ష్యం

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్



**బిజినపల్లి ఆగస్టు 23 (జనం సాక్షి) :** ప్రతి చిన్నారి కి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సంపూర్ణ టీకా కరణే చేయాలనే లక్ష్యంతో సిబ్బంది పని చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ తెలిపారు. శనివారం నాడు మండలంలోని పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వ్యాక్సిన్ నిలువలను, శీతలీకరణ స్థితిని, క్షేత్రస్థాయి సిబ్బంది ఏ సమయంలో వ్యాక్సిన్ తీసుకుపోయారు, టీకా కరణ ప్రగతి నివేదికలను తనిఖీ చేశారు. అనంతరం బిజినపల్లి, మంగనూర్ ఆరోగ్య ఉప కేంద్రాలను సందర్శించి టీకా కరణ ప్రక్రియను పరిశీలించారు. వ్యాక్సిన్ల శీతలీకరణ స్థితిని, ఓపెన్ వయల్ పాలసీ పాటిస్తున్నారా లేదా వ్యాక్సిన్ డ్యూ లిస్టును తనిఖీ చేశారు. టీకాలను తీసుకోవడానికి వచ్చిన చిన్నారుల తల్లులతో, గర్భవతులతో మాట్లాడి, వారు షెడ్యూల్ ప్రకారం వ్యాక్సిన్లను తీసుకున్నారా లేదా తనిఖీ చేశారు. గర్భవతులకు రక్తహీనత నివారణ కొరకే తీసుకోవాల్సిన పౌష్టికాహారం, సాధారణ ప్రసవం వల్ల కలిగే లాభాల పట్ల అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పర్యవేక్షణ సిబ్బంది, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

**చిలప్ చేడ్, 23 ఆగస్టు జనంసాక్షి :**
రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయులకు తగిన న్యాయం చేయాలని కోరుతూ సి.పి.యస్.విధానాన్ని రద్దు చేసి పాతఫించను విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ సమస్యను తమరి ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకెళ్ళాలని చిలప్ చేడ్ మండల తహసీల్దార్ సహదేవ్‌కి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం చిలప్ చేడ్ మండలశాఖ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, మహేష్ కుమార్, ప్రభాకర్, శంకర్ సింగ్, యాద గౌడ్, మల్లేశం, రంజిత్ కుమార్, వినోద్, తపస్ సంఘ బాధ్యులు పాల్గొన్నారు.



## ‘తెలుగు తేజం’ అవార్డుకు ముత్తిగల్ల డేవిడ్ ఎంపిక

**తూప్రాన్, ఆగస్ట్ 23(జనం సాక్షి)**



తూప్రాన్ పురపాలక పరిధిలో గల 8 వ వార్డు పోతారాజుపల్లి కి చెందిన కవి రచయిత గాయకులు ముత్తిగల్ల డేవిడ్ ‘తెలుగు తేజం’ అవార్డుకు ఎంపికయ్యారు. తెలుగు భాషా, సాహిత్య, సాంస్కృతిక విస్తర ణకు ఆయన చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డు అందజే యనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అంతర్జాతీయ తెలుగు భాషా దినోత్సవాల సందర్భంగా శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వ ర్యంలో ఈ నెల 31న ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా నరస రావుపేటలో జరిగే కార్యక్రమంలో ఆయనకు పురస్కారం ప్రదానం చేయను న్నారు. ఈ గుర్తింపు రావడం పట్ల ముత్తిగల్ల డేవిడ్ ఆనందం వ్యక్తం చేసారు. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం, పోతారాజుపల్లి గ్రామానికి చెందిన డేవిడ్ చిన్న నాటి నుంచే తెలుగు రచనల పట్ల మక్కువ పెంచుకుని కవితలు, పద్యాలు, పాటలు రచించి, అనేక జానపద గీతాలు ఆలపించారు, అందుకుగాను, ఇప్పటికే అనేక పురస్కారాలు అందుకున్నారు. ప్రస్తుతం ‘తెలుగు తేజం’ అవార్డు అందు కోవడం గర్వకారణమని భాషాభిమానులు,కళాభిమానులు, గ్రామస్తులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

# పలు సమస్యలపై మంత్రులకు పొన్నం, వాకిటి శ్రీధర్‌లకు రాజేందర్ ప్రసాద్ యాదవ్ వినతి



**శ్రీరంగాపూర్ ఆగస్టు 23 (జనం సాక్షి)**
శ్రీరంగాపూర్, పెబ్బేరు మండల సమస్యలపైన మంత్రులు, ఉన్నత అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలపైన వినతి పత్రాలు అందచేసిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసి శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మాణానికి స్థలం ఉన్నందున నిర్మాణం కొరకు నిధులు మంజూరుచేయాలని కోరారు. అదేవిధంగా వనపర్తి జిల్లా కేంద్రం నుండి కొల్లాపూర్ ప్రాంతానికి, కొల్లాపూర్ కేంద్రం నుండి హైదరాబాద్, కర్నూల్ ప్రాంతాలకు శ్రీరంగాపూర్ మండల కేంద్రం గుండా బస్సు సౌకర్యం లను ఏర్పాటు చేసి, రెగ్యులర్‌గా కొనసాగించాలని కోరారు. పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఆర్టీవో కార్యాలయం ఉంది కానీ వారానికి రెండు రోజులు మాత్రమే ఆఫీస్ పని చేస్తుంది కావునా పూర్తి స్థాయిలో వాడుకలోకి తీసుకురావాలన్నారు.

పశు సంవర్ధక, మత్స్య, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని కలిసి శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో పూర్తి స్థాయిలో పశు వైద్య కళాశాల నిర్మాణం కొరకై స్థలం ఉన్నందున నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని కోరారు. శ్రీరంగాపూర్ మండలంలో భీమా ఎత్తిపోతుల పథకంకు సంబంధించి రిజర్వయర్ ఆధారంగా చేసుకొని అక్కడ పెద్ద ఎత్తున మత్స్య కారులు ఉన్నందున చేపల మార్కెట్ నిర్వహణ కొరకు మత్స్యకారుల కమ్యూనిటీ హాల్‌తో పాటు, చేపల మార్కెట్‌ను నిర్మించడం కొరకు రూ.50 లక్షలు నిధులు మంజూరు చేయాలని కోరారు. దేవాదాయ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌ని కలిసి శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో కొలువైన శ్రీ రంగనాయకస్వామి దేవస్థానంను సందర్శించి, దేవాలయ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని కోరారు. వారు దేవాలయం దర్శనానికి వస్తాను అని హామీ ఇచ్చిన్నట్లు తెలిపారు. మంత్రులు, ఉన్నత అధికారులు పై సమస్యల పైన సానుకూలంగా స్పందించారు. శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు రాములు యాదవ్, సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, విజయ్ గౌడ్, ఆనంద్ సాగర్, కురుమయ్య, అయ్యవారిపల్లి కురుమూర్తి, ఆనంద్ ఇమ్రాన్, దీసేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఎస్ఇని కలిసిన ఎం.రాజేంద్రప్రసాద్ యాదవ్



బదిలీపై ఇరిగేషన్ ఎస్ఈగా బాధ్యతలను స్వీకరించిన చంద్రశేఖర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ వారికి స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పిజెపి, బీమ, కల్వకుర్తి ఇరిగేషన్ నీటి పరదాల అంశాల గురించి సమస్యల గురించి ఎస్ఈతో చర్చించారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా మీ దృష్టికి తీసుకొస్తామని కలిసికట్టుగా పనిచేస్తూ రైతులకు మేలు చేసే విధంగా ముందుకు నడుదామని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు నాయక్, అనంద్ సాగర్, చంద్ర శేఖర్, నరేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ విద్యార్ధులకు అస్వస్థత

**- చికిత్స పొందుతున్న చిన్నారులు**



**శివ్వంపేట ఆగస్ట్ 23 జనంసాక్షి:** సుందెలుక పడ్డ బిందె నుంచి నీరు తాగిన సుమారు 8 మంది అంగన్ వాడీ విద్యార్థినీ, విద్యార్థులు అస్వస్వతకు గురైన సంఘటన శివ్వంపేట మండలం రత్నాపూర్ లో శనివారం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపిన వివరాలు ప్రకారం అంగన్ వాడీ స్కూల్‌కు వెళ్లిన పిల్లలు సుందెలుక పడ్డ బిందెలో నుంచి నీరు తాగారు. అంగన్ వాడీ కీ వెళ్లిన పిల్లల తల్లిదండ్రులు బిందెలో నుంచి మంచినీరును, తీసుకొని పిల్లలకు తాగిపిచ్చే క్రమంలో బిందెలో ఉన్న సుందెలుకను గమనించి మంచినీరు అనుకొని సేవించిన ఉట్ల సహస్ర, యక్షిత్, హర్షవర్ధన్, గాజుల వరుణ్, బొగ్గుల మాధవ్, దొడ్లే రిషి వర్ధన్, భాగ్యరి ఎమాన్షు, కోట అక్షిత్ లను వెంటనే నర్సాపూర్ ప్రభుత్వ దావఖానాకు తరలించారు. అక్కడి వైద్యులు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, విద్యార్థులను వైద్యులు అబ్జర్వేషన్ లో ఉంచారు. ఈ విషయంపై విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు సీడీపీఓ హేమ భార్గవికి ఫిర్యాదు చేశారు.

## అక్షయ ఫౌండేషన్ సేవలు అజరామరం

**- విద్యార్థులకు నోట్ బుక్‌లు బ్యాగుల పంపిణీ**

**శివ్వంపేట ఆగస్ట్ 23 జనంసాక్షి :**
అక్షయ ఫౌండేషన్ సేవలు అజరామరామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభిలాష్ పేర్కొన్నారు. మండల పరిధిలోని తిమ్మాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అక్షయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం బ్యాగులు, నోట్ బుక్స్, ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, పలుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అక్షయ ఫౌండేషన్ సభ్యులు సురేష్ యాదవ్( చిన్న యాదవ్), మహేష్,పవన్, ప్రవీణ్, నిఖిల్, సంపత్ ,వినయ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**బిజినేపల్లి, ఆగస్టు 23 (జనం సాక్షి) :**
బిజినపల్లి టౌన్ లో నేడువిద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ వెంకటేష్ శనివారం నాడుఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బిజినపల్లి గ్రామంలో రోడ్డు వెడల్పులో ఉన్నటువంటి స్తంభాలను తొలగించుటకుగాను విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.ఉదయం 10:00%ఖఎ% నుంచి సాయంత్రం 05:00 గంటల వరకు సరఫరాను నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. కావున బిజినపల్లి గ్రామ ప్రజలు, , విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## తెలంగాణ ఉపాధ్యాయ సంఘం పక్షాన కృతజ్ఞతలు

**చిలప్ చేడ్,23ఆగస్టు జనంసాక్షి :**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన ప్రియతమ రమేష్‌కి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ తపస్ మండల శాఖ తరపున వారిని సన్మానించారు.



## గ్యాంగ్ కేసులకు పాల్పడితే నాన్ బెయిలబుల్

**- ఇద్దరి కన్నా ఎక్కువ మంది కలిస చేసే ఆస్థి నేరాలను గ్యాంగ్ కేసులుగా గుర్తింపు**

**- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 23 (జనం సాక్షి)**
గ్యాంగ్ కేసులు నాన్ బెయిలబుల్, న్యాయస్థానం ముందు నిందితులకు 7 సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్ష జరిమానా కూడా విధించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఈ గ్యాంగ్ కేసులు నమోదు చేయడానికి ముఖ్య ఉద్దేశ్యం అలవాటు పడిన నేరస్తులు, ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది వ్యక్తులు కలిసి గ్యాంగ్ గా ఏర్పడి, వివిధ రకాల ఆస్థి సంబంధిత నేరాలకు పాల్పడుతున్నారని, వీరి నుండి సమాజాన్ని రక్షించాలని, భవిష్యత్తులో తిరిగి ఇలాంటి నేరాలు చేయకుండా నివారించడమే ఈ గ్యాంగ్ కేసుల ముఖ్య ఉద్ధేశ్యం అన్నారు. నూతన చట్టాలను అనుసరిస్తూ తెలంగాణ రాష్ట్ర డి.జి.పి జితేందర్ ఐపిఎస్ ఆదేశానుసారం, గడిచిన 10 సంవత్సరాలలో ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది వ్యక్తులు కనీసం రెండు నేరాలలో పాల్గొన్నట్లయితే వారిపై గ్యాంగ్ కేసులను నమోదు చేయాలని జిల్లా ఎస్పీ అధికారులకు సూచించారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**అఖిలభారత ఐక్య రైతు సంఘం**



**కృష్ణ, ఆగస్టు 23 (జనం సాక్షి):**
పాలమూరులో ఈ నెల 25,26 తేదీల్లో జరిగే ఏఐకేఎంఎస్ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకుడు డి.ఆనంద్ కోరారు. నారాయణపేట జిల్లా కృష్ణ మండలం ఖాన్ దొడ్డి లో లక్ష్మణ్ అధ్యక్షతన మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జరిగే ఎఐయుకెఎస్ రాష్ట్ర ప్రథమ మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ముఖ్య వ్యక్తులుగా ఎఐయుకెఎస్ జిల్లా నాయకులు డి ఆనంద్ మాట్లాడుతూ దేశంలో రైతంగం సంక్షోభంలో ఉందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల మరింత రైతుల పరిస్థితి దిగజారిపోతున్నాయని అన్నారు. అకాల వర్షం వల నష్టపోయిన పంటలకు వెంటనే ప్రభుత్వం నష్టపరిహారాన్ని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ మహాసభలయిఱ రైతులు రైతు కూలీలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. లక్ష్మణ్ మహాదేవ్ తాయప్ప శరణప్ప బాలు హనుమంతు తాయప్ప కిరేష్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**మఖ్తల్, ఆగస్టు 23 ( జనంసాక్షి) :** ఈ నెల 25, 26 తేదీల్లో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగే అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకెఎస్) తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ రెడ్డి కోరారు. శనివారం నాడు ఊట్కూరు మండలం ఎరగడ్ పల్లి, మొగ్దుంపూర్ గ్రామాలలో కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎల్కోటి చెన్నప్ప, గ్రామ నాయకులు భీమేష్, రాము, నర్సింహా, రాఘవేందర్ పాల్గొన్నారు.






## రాజీ మార్గమే రాజ మార్గం

**- సెప్టెంబర్ 13న మహా లోక్ అదాలత్**

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాసులు**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** రాజీ మార్గమే రాజ మార్గం అని అందుకోసం సెప్టెంబర్ 13న నిర్వహించే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాలమేరకు ముందుగా పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించాలని శనివారం జరిగిన కోఆర్డి నేషన్ మీటింగ్లో జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశింషి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు మాట్లాడారు. ఈ లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ తమ కేసులను రాజ మార్గం ద్వారా పరిష్కారం చేసుకోవాలి తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి మనోజ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప, స్పెషల్ జువెనైల్ పోలీస్ యూనిట్ లింగయ్య, కౌన్సెలర్-కమ్-కోఆర్డినేటర్, భరోసా సెంటర్ ప్రమీల, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ సఖి సెంటర్ కవిత మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## పంట కోత ప్రయోగాలను సమగ్రంగా సేకరించి నిర్దేశిత యాప్‌లలో నమోదు చేయాలి

**- చీఫ్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ యోగానందు**



**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 23(జనం సాక్షి)**

2023-24 ప్రామాణికంగా చేపట్టబోయే 7వ చిన్నతరహా నీటి వనరుల గణన 2వ వాటర్ బాడీస్ గణన, పంటకోత ప్రయోగాలను చేపట్టుటలో తప్పులు లేకుండా, సమగ్రంగా సేకరించి నిర్దేశిత యాప్‌లలో నమోదు చేయాలని చీఫ్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ యోగానంద్ అధికారులకు ఆదేశించారు. అన్ని వివరాలు కూలంకషంగా సేకరించి నిర్దేశించిన యాప్ లలో నమోదు చేయవలసిందిగా సూచనలు చేశారు. ఉప గణాంక అధికారులు హరికృష్ణ, హైమవతి, జాకీర్ హుస్సేన్, మండల ప్రణాళిక గణాంక అధికారులు శ్రీనివాసులు, మృదుల వర్షిణి,మమత, హరికృష్ణ, హుస్సేన్, ఎఇఓలు గోపాల్దిన్నె కవిత, వేముల ఏఇఓ సురేష్ కుమార్ పాల్గొన్నారు.



## మట్టి వినాయకుడు పూజిద్దాం

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో ఆగస్టు 23 (జనం సాక్షి):** పర్యావరణాన్నీ పరిరక్షిద్దాం... మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్‌లో కాలుష్య నియంత్రణ మండలి, కేంద్ర కార్యాలయం వారు రూపొందించిన గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్టించి పూజించాలని తద్వారా చెరువులు, నీటి వనరులు కలుషితం కాకుండా చూడాలని, పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. ప్రకృతి సిద్ధమైన పర్యావరణ అనుకూల మరియు సహజ రంగులు ఉపయోగించి తయారు చేసిన మట్టి విగ్రహాలని పూజించాలి అన్నారు. మట్టి గణపతే మహాగణపతి అని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించుట కొరకు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగిందని తెలియజేశారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, పురం - పర్యావరణ ఇంజనీర్ శ్రీ కుమార్ పాఠక, శ్రీ టి. రవీందర్, పర్యావరణ శాస్త్రవేత్త, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌ను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్‌ను శనివారం జిల్లా మైనారిటీ అధికారి ఎం. ఎ. రషీద్ విజలెన్స్ అధికారులు జమీర్ ఖాన్ ఎంఎ మసూద్‌లతో కలిసి రెసిడెన్టీయల్ స్కూల్‌ను తనిఖీ చేశారు. కిచెన్ స్టోర్‌లోని ఆహార పదార్థాల సామాగ్రిని స్టాక్ రిజిస్టర్ను ఫుడ్ క్వాలిటీ రిజిస్టర్ను, స్టూడెంట్ అటెండెన్స్ రిజిస్టర్ను, కిచెన్ రూమ్, డైనింగ్ హాల్ డార్మెటరీ, క్లాస్ రూమ్స్, టాయిలెట్స్, స్టాఫ్ రిజిస్టర్లను పరిసరాలను పరిశీలించారు. అల్పాహార సమయంలో విద్యార్థులతో పాటు కూర్చొని అల్పాహా రాన్ని భుజించారు. ఫుడ్ కమిటీ విద్యార్థులతో ఆహార నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఇదే విధంగా ఆహార నాణ్యత కొనసాగించాలని ప్రిన్సిపాల్ ఖాజా మెహబూబ్ వార్డెన్‌లకు విజలెన్స్ అధికారులు సలహా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజలెన్స్ అధికారులు జమీర్ ఖాన్, ఎంఎ మసూద్‌తో తనిఖీ నిర్వహించారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**బిజినేపల్లి, ఆగస్టు 23 (జనం సాక్షి)**

కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇప్పిస్తానని మంగనూరు గ్రామానికి చెందిన జోగు భీమయ్య అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన గుడ్ల చిట్టెమ్మ దగ్గర రూ.47,000, మా మ్మాయి పల్లి గ్రామానికి చెందిన చింతకింది మల్లయ్య దగ్గర 45 వేల రూపాయలను అక్రమంగా డబ్బులు వసూలు చేశాడని గుడ్ల చిట్టెమ్మ, చింతకింది మల్లయ్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని అక్రమంగ డబ్బులు వసూలు చేసిన జోగు భీమయ్య పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కే శ్రీనివాసులు తెలిపారు. సమాజంలో ఇటువంటి మోసగాళ్లు చాలామంది ఉంటారు కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు.

## క్లీనర్లు లేని ప్రవేట్ పాఠశాల బస్సుల తనిఖీ

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 23 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షుడు రామకృష్ణ, మండల అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో శనివారం బీజేపీ నేతలు అందరూ కలిసి మున్సిపాలిటీ పరిధిలోని ప్రవేట్ పాఠశాల బస్సులను రోడ్డుపై ఆపి క్లీనర్లు ఉన్నారా లేరా అని తనిఖీలు చేశారు. కొన్ని పాఠశాల వాహనాలకు ఉన్నారు కొన్నింటికి లేరనీ, లేని వాహనాలకు క్లీనర్ ఎక్కడ అని అడిగితే ప్రవైట్ పాఠశాల యాజమాన్యాలు వచ్చి అతి త్వరలో సిబ్బందిని నియమిస్తామన్నారని, బస్సుల్లో సీట్ కేపాసిటి పరిమితి మించి ఎక్కిస్తున్నారనీ, దీనికి సంబంధించిన ఆర్‌టిఓ, ట్రాఫిక్ పోలీసులు, ఎంఇఓ తరుచూ తనిఖీలు చేస్తూ ఉండాలన్నారు. ప్రైవేటు పాఠశాలల బస్సుల పూర్తి నివేదికను త్వరలో కలెక్టర్ దృష్టికి తీసుకుపోతమని బీజేపీ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ గౌడ్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు గవ్వల శ్రీనివాసులు, పట్టణ ప్రధాన కార్యదర్శి బోయ వెంకటేశ్వర్లు, సంజన్న ,మోహన్ యాదవ్,శేఖర్ ఆచారి, మద్దూరు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## పాదయాత్రగా వెళ్లి ఎంఆర్‌ఓకు వినతిపత్రం అందజేత

**రేవల్లి, ఆగస్టు 23 (జనంసాక్షి)**



చాకలపల్లి నుంచి ఏదుట్ల వరకు బిజెపి మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి గారి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు దుప్పల్లి నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సబిరెడ్డి వెంకట్ రెడ్డి మండల ఇన్చార్జి కదిరి మధు ఆధ్వర్యంలో గోపాల్ పేట్ మండల ఏమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. గోపాల్ పేట్ మండలంలోని చాకలపల్లి నుంచి ఏదుట్లకు వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారి రాకపోకలకు చాలా ఇబ్బందిగా మారింది. ఈ దారి నుంచి సుమారుగా 20 గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే ఏదుట్ల, రేమద్దుల, మాచి పల్లి, సింగాయపల్లి, చెన్నారం, చీర్కపల్లి, ఏదుల, పాన్గల్ మండలంలోని పలు గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. కేవలం రెండు కిలోమీటర్ల దూరం ఉన్న ఈ రహదారిని ఎవరు పట్టించుకోవడం లేదు. స్థానికంగా ఉండే రెండు గ్రామాల రైతులకు, వ్యవసాయేతర కూలీలకు కాలినడకన వెళ్లి ప్రజలకు చాలా ఇబ్బందిగా మారింది.

ఎమ్మెల్యే మేఘారెడ్డి గెలిచిన సంవత్సరానికే ఈ రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికి సంవత్సర కాలమైన ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదు. కావున ఇది ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి రోడ్డును వేయించగలరని, ఏదుట్ల ఊరచెరువు నందు అలుగుపారడం వల్ల రైతులకు చాలా ఇబ్బందిగా ఉంది. ఇక్కడ తక్షణమే బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరుతూ చాకలపల్లి నుంచి ఏదుట్ల వరకు బిజెపి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు దుప్పల్లి నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సబిరెడ్డి వెంకట్ రెడ్డి, మండల ఇన్చార్జి కదిరి మధు ఆధ్వర్యంలో పాదయాత్ర గా వెళ్లి గోపాల్ పేట్ ఏమ్మార్వో పాండు కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అరవింద రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణ, మండల జనరల్ సెక్రెటరీ శివ రామన్ గౌడు, నాగేశ్వరరావు, అనురాగ అశోక్ రెడ్డి, పరశురాం, నారాయణ పార్టీ కార్యకర్తలు ఇరుగ్రామ ప్రజలు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

బాటిల్ రాకెట్ ప్రయోగం చేసిన పాఠశాల విద్యార్థులు

ఉప్పునుంతల ఆగస్టు 23 (జనం సాక్షి)

మండల కేంద్రమైన బాలుర ప్రాథమిక పాఠశాల జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఆగస్టు 23, 2023న చంద్రయాన్ -3 ద్వారా చంద్రుని దక్షిణ ధృవంలో విజయవంతంగా ల్యాండింగ్ కావడానికి గుర్తుగా 2024 సం నుంచి జరుపుకొంటున్నామని, భారత దేశం అంతరిక్ష రంగంలో ఎన్నో విజయాలు సాధించి, శాస్త్ర సాంకేతిక రంగాల్లో గొప్పగా రాణిస్తుందని, మనం అనుభవిస్తున్న అన్ని ఆధునిక సౌకర్యాల వెనకాల శాస్త్రజ్ఞుల కృషి ఎంతో ఉందని తెలియజేశారు. ఇస్రో శాస్త్రవేత్తలు రాకెట్ లతో ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపడం ద్వారా ఎన్నో రంగాల్లో అవి సమాచారాన్ని ఇస్తూ దేశానికి, ప్రజలకు సేవలు అందిస్తున్నవని వివరించారు. భూమికి గురుత్వాకర్షణ శక్తి ఉందని, అది 65 వేల కిలోమీటర్ల వరకు ఉంటుందని అందుకే ఏ వస్తువును పైకి విసిరినా అది కిందికి వస్తుందని దీన్ని దాటాలంటే అంతరిక్షంలోకి రాకెట్లను సెకనుకు 11.2 కి.మీ వేగంతో పంపించాల న్నారు. ఈ రాకెట్లు న్యూటన్ 3వ నియమం చర్యకు ప్రతిచర్య ఆధారంగా పైకి వెళ్తాయని బాటిల్ రాకెట్ ప్రయోగం ద్వారా విద్యార్థులకు వివరించడం జరిగింది. విద్యార్థులు బాటిల్ రాకెట్ పైకి వెళ్ళడం చూసి ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రతి విషయాన్ని విద్యార్థులు ఎందుకు, ఏమిటి, ఎలా అని ఆలోచించి, పరిశీలించి, పరిశోధించి నిర్ధారణ చేసుకొని శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, బాగా చదువుకుని భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా దేశానికి సేవలు అందించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, చందన, సంగీత, విద్యార్థి విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.



# పడమటి అంజన్న కోనేరు సుందరీకరణ పనులకు రేపు అంకురార్పణ

మక్తల్, ఆగస్టు 23 (జనంసాక్షి)



మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామి ఆలయ కోనేరు సుందరీకరణ పనులకు తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక, డెయిరీ, క్రీడా, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదివారం ఉదయం 9.30 గంటలకు అంకురార్పణ చేయనున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర గత కొన్ని దశాబ్దాలుగా పడమటి ఆంజనేయ స్వామి ఆలయ కోనేరు శిథిలావస్థకు చేరుకొని, పూర్తిగా వినియోగ రహితంగా మారడంతో ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే స్థానికుడు డాక్టర్ వాకిటి శ్రీహరి కోనేరును తిరిగి పూర్వ వైభవ స్థితికి తీసుకొస్తానని ఇచ్చిన మాటకు అనుగుణంగా ఆదివారం ఆలయ కోనేరు పనులకు రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులు వచ్చి ప్రారంభించడంతో మంత్రి వాకిటి శ్రీహరి చేతులమీదుగా పూజా కార్యక్రమాలు చేపట్టి కోనేరు సుందరీ కరణ పనులను మొదలుపెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు పుర ప్రజలు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరై పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రవికుమార్ కోరారు.

# ప్రారంభమైన రఘు ప్రేమ తీర్థుల ఆరాధన ఉత్సవాలు



నారాయణపేట ఆగస్ట్ 23 (జనం సాక్షి): నారాయణపేట మండలం కోటకొండ నరసాచలం వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం రఘు ప్రేమ తీర్థుల ఆరాధన ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విశేషంగా పంచామృత అభిషేకం పుష్పాలంకరణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్వాన్ అనిల్ దేశాయి, హరీష్ ఆచార్యులు ఆధ్యాత్మిక ప్రవచనం చేస్తూ రఘు ప్రేమ తీర్థుల మహిమల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ భగవత్ చింతనతో సన్మార్గంలో నడవాలన్నారు. కార్యక్రమంలో నరసాచల సేవాసమితి భక్త బృందం సీతారామారావు, జనార్దన్ రావు, ప్రభంజన రావు, శ్రీనివాసరావు, భీమ్సేన్, పద్మనాభరావు, రఘు ప్రేమ్ జోషి, భరత తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుదాం

అచ్చంపేట ఆగస్టు 23 (జనం సాక్షి)

పట్టణంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అచ్చంపేట పురపాలక సంఘం పరిధిలో కూరగాయల మార్కెట్ యందు సింగిల్ యూస్ ప్లాస్టిక్, 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని వాటి ప్రత్యామ్నాయంగా జూటు, క్లాత్ బ్యాగులు వాడాలని ప్రజలకు అవగాహ కల్పిస్తూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం. పర్యావరణాన్ని కాపాడేందుకు వివిధ వ్యాపారాల యజమానులు మరియు స్ట్రీట్ వెండార్స్ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సానిటరీ ఇన్స్పెక్టర్ గణేష్ వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# మినీ ట్యాంక్ బండ్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం

వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి బ్యూరో ఆగస్టు 23 జనంసాక్షి



వనపర్తి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మినీ ట్యాంక్ బండ్ (నల్లచెరువు కట్ట)ను ఎంతో ఆహ్లాద భరితంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొ న్నారు. శనివారం ఆయన మినీ ట్యాంక్ బండ్ పై 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న మెయిన్ గేట్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అధునాతనంగా నిర్మించే ఈ మెయిన్ గేట్ నిర్మాణంతో ట్యాంక్ బండ్ ఎంత శోభాయమానంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ పాకనాటి కృష్ణయ్య, లక్కాకుల సతీష్,కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సింగోటం నాయుడు కుటుంబాన్ని పరామర్శించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి బ్యూరో ఆగస్టు 23 జనంసాక్షి

వాల్మీకి సంఘం మాజీ రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త సింగోటం నాయుడు కుటుంబాన్ని శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన సింగోటం నాయుడు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వనపర్తి మున్సిపాలిటీలో కాంట్రాక్టర్‌గా పనిచేసేవాడని, కుటుంబానికి ఆదెరువుగా ఉన్న పెద్దదిక్కు మృతి చెందడంతో కుటుంబం ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులు ఉన్న తాను సహాయ సహకారాలు అందజేస్తానని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవ సాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ హైదరా బాద్ ముఖ్య కార్యనిర్వాహకుడు కెబి నాయుడు, వనపర్తి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, స్థానిక మాజీ కౌన్సిలర్ భువనేశ్వరి శ్యామ్, మాజీ కౌన్సిలర్లు బ్రహ్మం చారి, వెంకటేష్ కాంగ్రెస్ నాయకులు లక్కాకుల సతీష్, దేవన్ననాయుడు, మైనార్టీ నాయకులు లతీఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో విద్యుత్ అంతరాయం

నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):

నారాయణ పేట పట్టణంలో ఆదివారము ఉదయం 10 గంటలనుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని స్థానిక ఏఈ మహేష్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. చౌక్ బజార్, సరాఫ్ బజార్, దర్గా రోడ్డు మార్గంలో నూతన లైన్ ఏర్పాటు తోపాటు, దర్గా ప్రాంతంలో ఒకే చోటు ఉన్న మూడు విద్యుత్తు నియంత్రికలను వివిధ ప్రాంతాలకు మార్చుతున్నందున ఈ విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ పేర్కొన్నారు. విద్యుత్ హెచ్చు తగ్గులను నివారించేందుకు నియంత్రికలను మార్చుతు న్నామని పత్రికా ప్రకటనలో తెలిపారు. కావున ఈ విద్యుత్ అంతరాయానికి వ్యాపార వర్గాల వారు మరియు స్థానిక ప్రజలు సహకరించాలని ఏఈ కోరారు.

## రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

- మండల వ్యవసాయ అధికారి శివకుమార్

సంగారెడ్డి, ఆగస్టు 23 (జనం సాక్షి)

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందిస్తుందని మండల వ్యవసాయ అధికారి శివ కుమార్ తెలిపారు. ఎస్సీ ఎస్టీ మహిళ, చిన్న, సన్న కారు (5ఎకరాల లోపు ఉన్న) రైతులకు 50 శాతం సబ్సిడీ వుంటుందన్నారు. పెద్ద కారు రైతులకు 40 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యవసాయం చేస్తు, ఇప్పటి వరకు యాంత్రీకరణలో లబ్ది పొందని రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. బ్యాటరీ, చేతి పంపులు, పవర్ ఆపరేటెడ్ స్ప్రేయర్స్, రోటవేటర్స్, బ్రష్ కటర్, కల్టివేటర్/ఎంబీ ప్లౌగ్, క్యాజ్ వీల్స్ ఇతర పరికరాలు సబ్సిడీపై ఇవ్వడం జరుగుతుందన్నారు. లబ్ది దారుల ఎంపిక తరువాత సంభందిత పరికరం సరఫరా చేసే కంపనీ పేరున డిడి తియ్యాల్సి వుంటుందని రైతులు గమనించాలని ఏవో కోరారు.





శనేశ్వర కళ్యాణోత్సవంలో మంత్రి దామోదర రాజ నర్సింహ






# వైభవంగా శ్రావణ అమావాస్య వేడుకలు

**- కేతకీ ఆలయం సప్తపురి శనీఘాట్లకు పోటెత్తిన భక్తులు**

**ఝరాసంగం,ఆగస్టు 23(జనం సాక్షి):** శని అమావాస్యను పురస్కరించుకుని ఝరాసంగం మండల కేంద్రంలోని కేతకీ ఆలయంతో పాటు బర్దీపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం,ఏడాకులపల్లిలోని సప్తపురి శనీఘాట్ ఆలయాలకు శనివారం భక్తులు పోటెత్తారు. దత్తగిరి ఆశ్రమంలో నిర్వహించిన జైష్టాదేవీ సహిత శనేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి దామోదర రాజనర్సంహ పాల్గొన్నారు. ఆశ్రమంలోని శనైశ్వర స్వామికి తిలతైలాభిషేకం నిర్వహించారు.జ్యోతిర్లింగానికి అభిషేకం చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పూర్ణాహుతిలో పాల్గొన్నారు. ఆశ్రమ పీఠాధిపతి వైరాఘ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్, భావి పీఠాధిపతి డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్లు శాలువా,పూలమాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆశ్రమాన్ని సందర్శించిన అధికారులు దత్తగిరి మహారాజ్ ఆశ్రమాన్ని శని అమావాస్యను పురస్కరించుకుని శనివారం శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్రెడ్డి దంపతులు, మాజీ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ వై.నరోత్తం, కేతకీ ఆలయ పాలక మండలి చైర్మన్ చంద్రశేఖర్, మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు హన్మంత్రావు పాటీల్, జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్లు దర్శించుకుని శనైశ్వర స్వామికి తైలాభిషేకం నిర్వహించి స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు.

కేతకీ ఆలయంలో సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జి

కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయాన్ని శనివారం అమావాస్య సందర్బంగా జహీరాబాద్ సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జి కవితాదేవి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో వెలసిన శివలింగానికి అభిషేకం నిర్వహించి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ఈఓ శివరుద్రప్ప పుష్పగుచ్ఛం అందజేశారు.

**భక్తిశ్రద్ధలతో మహా చండీ మహొత్సవం**

**నిజాంపేట్ ఆగస్టు 23 (జనం సాక్షి)**

నిజాంపేట్ మండలంలోని బల్కంచెల్క్ తండ పరిధిలో శ్రీ విశ్వ పాలిని జ్వాలాముఖి దుర్గామాత శ్రీ సేవలాల్ మహారాజ్ మహా మందిరంలో శనివారం త్రివింశతి 23వ మహా చండీ మహొత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజాము గణపతి, గౌరీ పూజ స్వస్తి పుణ్య వచనములు అమ్మవారికి విశేష అభిషేకం, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మండలిమూడ్ లలిత కిషన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆలయంలో మహా చండీ మహొత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు మనో శర్మ, భక్తులు పాల్గొన్నారు.

**ఆంజనేయ స్వామీ ఆలయంలో ఘనంగా ఉత్సవాల ముగింపు**

**- వైభవంగా జల్దీ బిందె వేడుకలు**

**మాగనూర్ (జనం సాక్షి):** మాగనూరు మండల కేంద్రంలోనీ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం శ్రావణ మాసం ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. స్వామి వారికి వేద బ్రాహ్మణులు కిష్టయ్య చారి ప్రత్యేకంగా పెద్ద వాగులో ఆంజనేయ స్వామి కి పూజలు చేసిన అనంతరం జల్ది బిందెతో నీటిని తీసుకువచ్చి అభిషేకించి భజన భక్తి మండలి, గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముష్టి లక్ష్మి లక్ష్మన్న యాదవ్ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పూజారి కృష్ణయ్య రాకేష్ నందకిషోర్ ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్ కార్యదర్శి భరత్ కుమార్ కోశాధికారి కృష్ణయ్య గ్రామ పెద్దలు నరసింహారెడ్డి దండు సత్యనారాయణ నారాయణరెడ్డి కురువ సిద్ధప్ప చక్రపాణి రెడ్డి ఆలంకుంట ఆంజనేయులు డాక్టర్ రామచందర్ కోమటి జగదీష్ భజన బృందం సభ్యులు దండు శేఖర్ రెడ్డి జైపాల్ రెడ్డి అశోక్ నర్సప్ప నరసింహ తంగిడి వాబి డీలర్ వాబయ వాకిటి వెంకట్ శరణప్ప తదితరులు పాల్గొన్నారు.

**శనేశ్వర స్వామికి శ్రావణ అమావాస్య తిలతైలా అభిషేక పూజలు**

**బిజినేపల్లి ఆగస్టు 23 (జనం సాక్షి)**

శ్రీ విశ్వవసు సంవత్సరం శ్రావణ మాసం కృష్ణ పక్షం శనివారం అమావాస్య నాడు బిజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి భక్తులచే తిల తైల అభిషేక,అర్చన, తదియ ప్రత్యేక పూజలు,అభిషేకలు వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం శ్రావణ అమావాస్య తిథి నాడు ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ శ్రావణమాసంలో భక్తి పూర్వకంగా స్వామివారిని కొలచడం ఎంతో విశేష ఫలితం అన్నారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు కేంచే రాజేష్ ప్రభాకరచారి, పుల్లయ్య, వీర శేఖర్, శ్రీకాంత్ రెడ్డి,ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

**ఉమామహేశ్వరాలయంలో..**

**మక్తల్, ఆగస్టు 23 (జనంసాక్షి)**

శ్రావణ అమావాస్య పర్వదినం సందర్భంగా మక్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్‌లో వెలిసిన శ్రీ ఉమామహేశ్వ రాలయంలో అమావాస్య వేడుకలు వైభవంగా జరిగాయి. శ్రావణ మాసం ముగింపు అమావాస్య సందర్భంగా ఆలయ అర్చకులు సిద్దరామయ్య స్వామి, మహేష్ స్వామి ఆధ్వర్యంలో తెల్లవారు జామున మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామి వారికి అభిషేకాలు చేయించి మొక్కలు చెల్లించుకున్నారు. అభిషేకం విశేష పూజలు అనంతరం స్వామివారికి విశేష అలంకరణ గావించారు .అలంకరణ అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలను నిర్వహించారు. తదుపరి మహా మంగళహారతి అనంతరం సోయర్ బేబి బాబుసింగ్ దంపతులు అన్నదాన కర్తలుగా వ్యవహరించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి.ఆంజనేయులు సూర్య, చిన్న కృష్ణయ్య, పోలేపల్లి అనంత కుమార్, నారాయణ రెడ్డి,జానమొల్ల పాపిరెడ్డి, నవీన్, పి .నాగరాజు, సివి.నాని, వంశీ, రవి, గుడిగండ్ల నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**క్యాతన్ పల్లి వీరభద్రేశ్వరస్వామి దేవాలయంలో పూజలకు హాజరైన రాజ్ కుమార్ రెడ్డి**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం క్యాతన్ పల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రావణమాస శాశ్వత రుద్రాబిషేకం-స్వామివారి కల్యాణ మహొత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి..ఫౌండేషన్ సభ్యులతో కలిసి ఉత్సవాలకు హాజరయ్యారు. అంతకుముందు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదానాన్ని రాజ్ కుమార్ రెడ్డి ప్రారంభించి భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం దేవాలయ నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువతో, పుష్ప గుచ్ఛాలతో ఘనంగా సత్కరించి ప్రసాదాన్ని అందజేశారు. దేవాలయ అధ్యక్షులు నారాయణ, ఉపాధ్యక్షులు బసంత్ రాజ్ పటేల్, కోడ్లీ శరణప్ప, బసిరెడ్డి, మోహన్ రెడ్డి, గంగాధర్, పురోహితులు శివకుమార్, శరణయ్య, గణేష్, చెన్ను, ఫౌండేషన్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, వై.సంతోష్, నర్సింహ, విజయ్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

**బాపన్ పల్లి శివాలయంలో..**

బాపన్ పల్లి గ్రామంలోని భీమశంకర దేవాలయ ప్రాంగణంలో జరిగిన అన్నదానాన్ని రాజ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు, గ్రామస్థులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు.

**అడవి ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు**

**అమరచింత, ఆగస్టు 23 (జనం సాక్షి)**

మండల పరిధిలోని సింగంపేట గ్రామంలో అడవి ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణమాసం చివరి శనివారం అమావాస్య సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మాజీ సర్పంచ్ సత్తన్న, విష్ణుమూర్తి,, రవి, రఘు,రాములు గౌడ్ అమరచింత, మండల అధ్యక్షుడు రమేష్, ఆత్మకూరు, మండల కౌన్సిలర్ రామకృష్ణ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్, యాదవ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విజయభాస్కర్, రెడ్డి మాజీ ఎంపీపీ కోటేశ్వర్ మేడపల్లి ఆంజనేయులు పిన్నంచెర్ల మాసన్న పాల్గొన్నారు.

**భక్తులతో కిటకిటలాడిన శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం**

**మల్దకల్ ఆగస్టు 23 (జనంసాక్షి)**

క్తుల కోరిన కోర్కెలు తీరుస్తూ నడిగడ్డలోనే కాక రాష్ట్రంలోనే ఏకైక హరిహరాదుల క్షేత్రం ఆదిశిల క్షేత్రం మలదకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం అమావాస్య సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. దేవాలయంలో ఉదయం వాల్మీకి పూజారులు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దేవాలయానికి భక్తుల సందడి ప్రారంభమైంది. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు కాకతీయ టెక్నో స్కూల్ వారు అన్నప్రసాదాన్ని అందజేశారు.శ్రావణమాస చివరి శనివారం కావడంతో సుదూర ప్రాంతాల భక్తులు దేవాలయానికి వచ్చి మొక్కులు సమర్పి ంచుకున్నారు. అలాగే మల్దకల్ తహసిల్దార్ ఝాన్సీ రాణి స్వామి వారిని దర్శించుకోగా ఆమెకు దేవాలయ తరపున శేష వస్త్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో సత్య చంద్రారెడ్డి,పట్వారి అరవిందరావు,చంద్రశేఖర రావు, రామచంద్రారెడ్డి, దామ మురళి,రాముడు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**వెండి మకర తోరణాల బహుకరణ**

**బిజినేపల్లి, ఆగస్టు 23 (జనం సాక్షి)**

మండల పరిధిలో గల వట్టెం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అలర్మేల్మంగా దేవి, గోదా దేవిలకు వెండి మకర తోరణాలను దేవస్థాన అభివృద్ధి కమిటీ చైర్మన్ అనంత నరసింహా రెడ్డి సుకన్య దంపతుల ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయవాదులు అనంత క్రాంతి రెడ్డి కీర్తి రెడ్డి దంపతులు శనివారం నాడు బహుకరిం చారు. దేవస్థాన అర్చక బృందం నిర్వహిం చిన గోపూజ, ప్రత్యేక పూజలలో పాల్గొన్న వీరిని ఆలయ మర్యాదలతో సత్కరించి వేదాశిర్వచనం చేశారు. వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు విరివిగా పాల్గొ న్నారు. దేవస్థాన అభివృద్ధిలో పాలు పంచు కుంటున్న దాతలను వ్యవస్థాపక సభ్యులు సందడి ప్రతాప్ రెడ్డి అభినందించారు.

**సింగంపేట బాట ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు**

**అమరచింత జనం సాక్షి :** మండలంలోని సింగంపేట గ్రామంలో శ్రావణమాసం చివరి శనివారం అమావాస్య సందర్భంగా భక్తులకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మీనిగొల్ల వెంకటేష్ భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తధానంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండ్ల లక్ష్మీకాంతరెడ్డి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. మండల నాయకులు మాజీ ఎంపిటిసి రాజు మండల మాజీ అధ్యక్షుడు కామ భాస్కర్,దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి,బలబీం బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# సురవరం మృతి పార్టీకి తీరని లోటు







**బిజినేపల్లి ఆగస్టు 23 జనం సాక్షి**

కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈర్ల చంద్రమౌళి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గల అంబేద్కర్ చౌరస్తాలో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పి కృష్ణాజి, మండల సహాయ కార్యదర్శి భూపేష్, మధు గౌడ్, సీనియర్ నాయకులు వేముల శ్రీను, మండల మాజీ సెక్రెటరీ మంగంపేట శ్రీను, విద్యార్థి నాయకుడు గంగాధర,పి రవి, చిన్నపాగ శ్రీను షైన్ పల్లి నారాయణ, ప్రజానాట్యమండలి పురుషోత్తం, ఇప్ప ప్రతాప్, మొగ్గ నాగన్న, మాజీ ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి, బాబు, ప్రతాప్ రెడ్డి, శేఖర్, ప్రకాష్, నాగోలు , కమ్మరి రాము, తిరుపతమ్మ, వడ్డేమాన్ సాయిలు, ఉషమ్మ. వెలుగొండ, మంగనూరు, లట్టుపల్లి, షైన్ పల్లి, వసంతాపూర్, వడ్డేమాన్, వట్టెం తదితరులు పాల్గొన్నారు.

**సుధాకర్ రెడ్డి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు**

**అమరచింత జనం సాక్షి :** మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ దగ్గర సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. పట్టణ కార్యదర్శి రవీందర్, మండల సహాయ కార్యదర్శి ఏ భాస్కర్, సీనియర్ నాయకులు శ్యాంసుందర్, లక్ష్మీనారాయణ, రఘు, కుమార్, గీతమ్మ, పద్మ, వరలక్ష్మి, ఎర్రన్న,తిరుపతి,, కథలప్ప,లక్ష్మీనారాయణ, సౌలు,సామేలు,వినోద్, తదితరులు పాల్గొన్నారు.

**కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి సీపీఐకి తీరనిలోటు**

**- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్**

**- సీపీఐ ఆధ్వర్యంలో సురవరం చిత్రపటానికి నివాళులు**

**చేర్యాల ఆగస్టు23 (జనంసాక్షి) :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అగ్ర నాయకులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి తెలంగాణ రాష్ట్రానికి, సిపిఐ పార్టీకి తీరని లోటని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్ అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి మృతిపట్ల పట్టణంలోని అంగడి బజారులో సీపీఐ ఆధ్వర్యంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. సురవరం సుధాకర్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని చేర్యాల ప్రాంతంలో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, కత్తుల భాస్కర్ రెడ్డి, వలబోజు నరసింహ చారి, పొన్నబోయిన మమత, గుడెపు సుదర్శన్, నిమ్మల పర్శరాములు, నర్సిరెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**సురవరం ఆశయం సజీవం : సీపీఐ రమేశ్**

**వనపర్తి టౌన్ ఆగస్టు 23 (జనంసాక్షి)**

సురవరం సుధాకర్ రెడ్డి మరణించిన ఆయన సమసమాజ ఆశయం, ఎర్రజెండా మరణం లేదని సిపిఐ వనపర్తి నియోజకవర్గం కార్యదర్శి రమేష్ అన్నారు. శనివారం సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి అంబేద్కర్ చౌకులో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా గౌరవ అధ్యక్షులు కళావతమ్మ, కవి జనజ్వాల, రిటైర్డ్ ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, పట్టణ కన్వీనర్ జయమ్మ, శ్రీదేవి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుతుబు,ఎత్తం మహేష్, రమణ,తాపీ మేస్త్రీల సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమయ్య, ఎస్టీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు గంధం నాగరాజు, గోపాల్పేట మండల కార్యదర్శి శాంతయ్య, పానుగల్ మండల కార్యదర్శి డంగు కురుమయ్య, ఏదుట్ల గ్రామ కార్యదర్శి కోటయ్య, బాలేమియా, వెంకటమ్మ, జ్యోతి, సుప్రియ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే దేశం అభివృద్ధి

## ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, ఆగస్టు 23 (జనం సాక్షి)**

విద్య తోనే దేశ అభివృద్ధి సాధ్యమని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. శనివారం నారాయణఖేడ్ పట్టణంలోని జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలోని 875 మంది విద్యార్థుల కు స్కూల్ బ్యాగ్స్ అందించడంతోపాటు కెరీర్ గైడెన్స్, ప్రయాణ భద్రత, నారీ శక్తి తదితర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, సబ్ కలెక్టర్ ఉమా హారతి డిగ్నిటీ డ్రైవ్ ఫౌండేషన్ చైర్మన్ రేణిగ్రేస్, పట్లోళ్ల అనుపమ రెడ్డి ఉమెన్స్, చైల్డ్ రైట్స్ అడ్వకేట్ పాఠశాల జిహెచ్ఎం కిషోర్ పాల్గొన్నా రు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యాభివృద్ధి తోనే సమాజాభివృద్ధి సాధ్యమని అందుకోసం తాను కృషి చేస్తుంటానని అన్నారు. నారాయణఖేడ్ ప్రాంత విద్యార్థులు అన్ని రంగాలు ముందున్నారని అందుకే ఓపెన్ డిగ్రీ ఐటిఐ లాంటి కళాశాల కోసం కృషి చేస్తున్నానన్నారు . పాఠశాలలో




చదవడం నాకు ఆనందంగా ఉందని మీరంతా ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే అన్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు, డిగ్రీ ఫౌండేషన్ రావడానికి కృషి చేసిన చంద్రశేఖర్ ఆచార్య కృషిని ప్రశంసించారు. సంగారెడ్డి జిల్లా సపెం డెంట్ ఆఫ్ పోలీస్ పరితోష్ పంకజ్ మాట్లా డుతూ రోడ్డు రవాణా భద్రతలను, డ్రగ్స్ లాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. సూచిం చారు. సబ్ కలెక్టర్ ఉమా హారతి మాట్లాడుతూ



ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని అందుకు మీరంతా ఉన్నత విద్యావంతులు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమా లను మెచ్చి డిగ్నిటీ డ్రై ఫౌండేషన్ చైర్మన్ రేణిగ్రేస్ మిత్రబృందం రూ. 30 వేలను పాఠశాలకు బహుమానంగా అందించారు. అదేవిధంగా అమ్మాయిలకు ఆరోగ్య సామాగ్రిని అందించారు. డీఎస్పీ వెంకటరెడ్డి సిఐ శ్రీనివాస్ రెడ్డి ఎస్సై విద్యా చరణ్ రెడ్డి తోపాటు నాయకులు ఉపాధ్యాయులు చంద్రశేఖర్ ఆచార్య,వెంకటరావు రాజశేఖర్ దన్సింగ్, సంగ్రామ్ రాజయ్య జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీలు పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు

**- డిఎంహెచ్ఓ అధికారికి వినతి పత్రం అందజేసిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ**

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 23 (జనం సాక్షి)**

ప్రస్తుతం నడుస్తున్నటువంటి పరిస్థితిలో ఆర్ఎంపీకి సరైన చికిత్స చేయడానికి రాక కొంతమంది పిల్లలు మరణించడం జరుగుతుందనీ, దీనిని దృష్టిలో ఉంచుకొని ఆర్ఎంపీకు తగిన విధంగా సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి శిక్షణ అందించగలరని కోరడం జరిగిందనీ సమాచార చట్టం కమిటీ సభ్యులు తెలిపారు. సిటిజన్ చార్ట్ సమాచార హక్కు చట్టం 2005 బోర్డు ఏర్పాటు చేసేటప్పుడు సంబంధిత అధికారుల ఫోన్ నెంబర్లు ఉండేటట్లు ఏర్పాటు చేయగలరని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పరశు రాముడు, ఇన్చార్జి ఎన్.రాజశేఖర్, కేటి దొడ్డి మండలం ప్రధాన కార్యదర్శి కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, మిత్రులు దాదావలి, జావిద్, థామస్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.





# అప్రమత్తంగా ఉండాలి : జిల్లా వైద్యాధికారి

**పాపన్నపేట,ఆగస్టు 23 (జనంసాక్షి):**

పాపన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మెదక్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం ఆసుపత్రిని సందర్శించి,సీజనల్ వ్యాధులు,రోగులకు మాత్రల పంపిణీ గూర్చి ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా సిబ్బంది చందర్,క్రాంతి,శారద,దుర్గా రాజ్,రాజు,కిషన్ తదితరులు ఉన్నారు .

# నేటి మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు విజయవంతం చేయండి

PEACE • LOVE • UNITY • HARMONY
SOCIAL SERVICE WING

**సంగారెడ్డి, ఆగస్టు 23( జనం సాక్షి) :** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి రాజంపేట రోడ్ లో గల బ్రహ్మకుమారిస్ సేవా కేంద్రంలో ఈనెల 24 ఆదివారం ఉదయం మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని బ్రహ్మకుమారీస్ వారు తెలిపారు. "విశ్వ బంధుత్వ దివసము సందర్భంగా" నిర్వహిస్తున్న మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో పెద్ద సంఖ్యలో పాల్గొని బ్లడ్ డొనేషన్ క్యాంపు విజయవంతం చేయాలని కోరారు.

# కృష్ణ స్వామి ముదిరాజ్ జయంతి వేడుకలు

**చిన్న శంకరంపేట ఆగస్టు 23 (జనం సాక్షి)**



మెదక్ జిల్లా ముదిరాజ్ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణ స్వామి ముదిరాజ్ 132వ జయంతి వేడుకలు మెదక్ పట్టణం తెలంగాణ భవన్లో 25 తారీకు సోమవారం జిల్లా కమిటీ ముదిరాజుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. కార్యక్రమానికి ముదిరాజులు హాజరు కావాలని నిర్వహకులు కోరారు.

# ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మొదటి విజేతగా సోమేశ్వర జట్టు

**చిన్న శంకరం పేట ఆగస్టు 23 ( జనం సాక్షి)**

మెదక్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఇషా ఫౌండేషన్ అధ్వర్యంలో నిర్వహించిన గ్రామోత్సవం కార్యక్రమంలో మహిళల విభాగంలో త్రో బాల్ విజేతగా వెంకట్రావుపల్లి గ్రామం నుండి పాల్గొన్న సోమేశ్వర జట్టు నిలిచింది. ఈ గ్రామం నుండి రెండు జట్లు పాల్గొన్నాయి ఈ జట్లను మాజీ ఎంపీటీసీ కర్రోళ్ల నాగరాజు చింతకింది సత్యనారాయణ శాలువాలతో సత్కరించి వారిని ప్రోత్సహించారు. ఇదే విధంగా రాష్ట్ర స్థాయిలో కూడా మన గ్రామ జట్టు విజేతగా నిలిచి మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు. అదే విధంగా తమ గ్రామంలో ప్రతి ఏటా మహిళల కోసం ఇలాంటి ఆటల పోటీలు నిర్వహించి మహిళలను ప్రోత్సహిస్తామని ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన సిపిఎస్ ఉద్యోగులు





**మల్దకల్ ఆగస్టు 23 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారము సిపిఎస్ నూతన పెన్షన్ విధానం రద్దు కోరుతూ భోజన విరామ సమయంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి జి సురేష్, ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి,జాకీర్ హుస్సేన్,భాస్కర్, జ్యోతి,మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

**సిపిఎస్ అంతం ఉద్యోగుల పంతం**

**- గద్వాల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి**

**మానవపాడు,ఆగస్టు 23 (జనం సాక్షి)**
ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని స్థానిక మానవ-పాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో.. ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. వీరితోపాటు తహసిల్దార్ కార్యాలయంలో, జడ్.పి.హెచ్.ఎస్ మానవపాడు, జల్లాపురం, చెన్నిపాడు, ప్రాథమిక పాఠశాలలో కూడా ఉద్యోగ ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం టీఎస్ సిపిఎస్ ఈ యు గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ద అందాలపాడు ప్రధానోపాధ్యాయుడు పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. ఎంపీడీవో రాఘవ, నరేందర్ రెడ్డి, సరళమ్మ, జయమ్మ, శ్రీధర్ రెడ్డి, నిరంజన్, ప్రవీణ్, నాగరాజు, శంకర్, అరుణ, మహేష్, మేరీ, ఓబులమ్మ, సుబ్రహ్మణ్యేశ్వర్ రెడ్డి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

**సిపిఎస్ విధానం రద్దుకై నిరసన గళం**

**నారాయణపేట ఆగస్ట్ 23 (జనం సాక్షి):**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. శనివారం తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ 2014 ఆగస్టు 23న జీవో 28 ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల పాలిట గొడ్డలి పెట్టు లాంటి సిపిఎస్ విధానాన్ని అమలు పరచడం జరిగిందని, ఈ రోజున తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం చీకటి రోజుగా ప్రకటించి నల్ల బ్యాడ్జీలను ధరించి పాఠశాల స్థాయిలో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, ఉపాధ్యాయ బృందము విజయ, మధుసూదన్ రావు, భాను ప్రకాష్, మంగళ శశిరేఖ లక్ష్మణ్ ప్రతాప్ రఘు రామ్ రెడ్డి శ్రీదేవి శిరీష బాలకృష్ణ విశ్వనాథ్ రెడ్డి పద్మజ గీత రజిత వెంకటేష్ పాల్గొన్నారు.

**పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి**

**ఊర్కొండ ఆగస్టు 23 (జనం సాక్షి)**
సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సంఘం నాయకులు లక్ష్మీ నరసింహ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు సిపిఎస్ విధానానికి వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జిలను పెట్టుకొని జీవో 28 ప్రతులను కాల్చివేసి నిరసన తెలిపారు. వెంకటస్వామి, ఆంజనేయులు, జగదీష్, జగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించండి

**- సిపిఐ మండల కార్యదర్శి గంగమ్మ**

**సంగారెడ్డి, ఆగస్టు 23( జనం సాక్షి)**
అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేలు నష్ట పరిహారం చెల్లించాలని. సిపిఐమునిపల్లి మండల కార్యదర్శి గంగమ్మ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పది రోజులుగా ఎడ తెరపి లేకుండా కురసిన అకాల వర్షాలకు మునిపల్లి మండల పరిధిలోనీ గ్రామాలలో పత్తి, పేసరి, మినిము వంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. దెబ్బ తిన్న పంటలకు ఎకరాకు.రూ.25 వేలు నష్ట పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నో ఆశలతో ఏడాది పంట బాగా దిగుబడి వస్తుందని భావించిన రైతులకు గత రెండు వారాలనుండి ఎడ తేరపి లేకుండా కురిసినా భారీ వర్షాల కారంగా అపార నష్టం జరిగిందని, పంటలన్ని ఎర్రబారి పోయినాయి రైతుల ఆశలని అడియాశలు అయ్యాయని, వెంటనే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లమ్మ, పుల్లమ్మ, మున్ని బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# నానో ఎరువులతో అధిక లాభాలు

**చేర్యాల ఏడీఏ రాధిక**

**చేర్యాల, ఆగష్టు 23 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేర్యాల మండలంలో రైతులకు నానో ఎరువులపై, వాటి వలన కలిగే లాభాలపై చేర్యాల ఏడీఏ రాధిక సమక్షంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐఎఫ్ఎఫ్సిఓ సంస్థ ప్రతినిధులు, వ్యవసాయ అధికారి బోగేశ్వర్, నానో యూరియా, నానో డిఏపి పంటలపై పిచికారి ఎలా చేయాలి,వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి ఏడీఏ రాధిక మాట్లాడుతూ.. నానో యూరియా, నానో డిఏపి పంటలకు వాడుకోవడం వలన రైతులకు ఖర్చు తగ్గడమే కాకుండా దిగుబడి పెరుగుతుందని సూచించారు. అనంతరం ఇఫ్కో మేనేజర్ మాట్లాడుతూ ఒక బస్తా యూరియా 45 కేజీ, ఒక నానో యూరియా 500 ఎంఎల్ తో సమా నమని కావున యూరి యా బస్తా కోసం బారులు తీరి సమయం వృథా చేసుకోవడం కంటే ఒక్క 500 ఎమ్మెల్ నానో యూరియా వాడాలని దీనిలో నైట్రోజన్ వృథా కాదని లాభాల విష యంలో చూస్తే బస్తా కంటే బాటిల్ వల్ల కలిగే ప్రయోజనాలు ఎక్కువ అని



అన్నారు. ఈకార్య క్రమంలో ఇఫ్కో మేనేజర్ చంద్రబాబు నాయుడు, ఏవో భోగేశ్వర్, ఎఇఓలు ప్రవీణ్ కుమార్ రవళి అఖిల పూజ శ్రావ్య రజిత మౌనిక, చేర్యాల మండల రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులారా మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది

**- భవిత కళాశాల కరస్పాండెంట్ బాలరాజు**




**సదాశివపేట ఆగస్ట్ 23(జనం సాక్షి):** భవిత కళాశాల ఫ్రెషర్స్ పార్టీ సదాశివపేటలోని శనివారం ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా భవిత కళాశాల కరస్పాండెంట్ బాలరాజు మాట్లాడుతూ.. విద్యార్థులకు ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలు చాలా కీలకమని, విద్యార్థులు భవిష్యత్తులో మంచి మార్గం అయినా, చెడు మార్గమైన ఈ రెండు సంవత్సరాలోనే వారి యొక్క భవిష్యత్తు తెలిపోతుందన్నారు. కాబట్టి విద్యార్థులు ఈ రెండు సంవత్సరాలు కష్టపడి చదివినట్లయితే మిగతా పై చదువులలో మీరే స్వతహాగా కష్టపడి చదువుతారన్నారు. భవిష్యత్తు గూర్చి కూడా మీకు ఆలోచన కలుగుతుందన్నారు. కాబట్టి కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు చక్కటి పేరు తీసుకొచ్చినట్లయితే మీరు కూడా భవిష్యత్తులో పై స్థాయి ఉద్యోగాలలో స్థిరపడతారన్నారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థుల్ని విద్యార్థులకు శాలువా వేసి సన్మానించి జ్ఞాపికను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో భవిత కళాశాల డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, రాజు,లెక్చరర్లు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కల్లు గీత కార్మికులకు కటమయ్య రక్షణ కవచం



**చేర్యాల ఆగష్టు 23 (జనంసాక్షి) :** చేర్యాల పట్టణంలోని ఎల్లమ్మ గుడి ఆవరణలో చేర్యాల మండలంలోనీ పలు గ్రామాల కల్లు గీత కార్మికులకు కటమయ్య రక్షణ కవచం(కల్లు గీత కార్మికులకు సేఫ్టీ కిట్లు) వాడకంపై జనగామ జిల్లా కోఆర్డినేటర్ బాల్నే వెంకట మల్లయ్య, సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ బండకింది అరుణ్, ఎక్సైజ్ ఎస్ఐ సురేష్, ఎక్సైజ్ ఎస్ఐ సువర్ణ ఆధ్వర్యంలో కల్లు గీత కార్మికులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. చేర్యాల మండలంలోనీ ఆకునూరు, చేర్యాల, దొమ్మాట, చిట్యాల, గుర్జకుంట, చుంచనకోట, నాగపురి, కడవెర్గు, అర్జున్ పట్ల, వేచరేణి గ్రామాల నుండి వచ్చిన గీతా కార్మికులకు సుమారు 80 మందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది, అనంతరం కాటమయ్య రక్షణ సేఫ్టీ కిట్లు గీత కార్మికులకు ఎలా ఉపయోగించాలో చూపించారు. ఈ సేఫ్టీ కిట్ ట్రైనింగ్ కుట్రైనర్స్ గా కుర్ర ఉప్పలయ్య, కంకటి రాజయ్య, బాల్నే కార్తీక్, వడ్లకొండ వెంకటేష్, బుషి గంపల సమ్మయ్య, బసవ గాని మహేందర్, మూల వైకుంఠం ,పోతుల అంజయ్య వ్యవహరించారు. ఈ ట్రైనింగ్ కార్యక్రమంలో చేర్యాల పట్టణ సొసైటీ అధ్యక్షులు పచ్చిమడ్ల సిద్ధిరాములు, పచ్చిమడ్ల వెంకటయ్య, మండల అధ్యక్ష కార్యదర్శులు అనగోని నరసింహులు, ఆకుల కనకయ్య, గుడాల గణేష్, చంద్రమౌళి, తిరుపతి, సత్యనారాయణ, నర్సయ్య, ఎక్సైజ్ కానిస్టేబుల్ ప్రణీత్, నరసింహులు గ్రామాల సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ వేడుకలు















**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 23(జనం సాక్షి)**
ప్రశాంత వాతావరణంలో వినాయక చతుర్థి, మిలాద్–ఉన్–నబీ వేడుకలు ఘనంగా నిర్వహించేలా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. శనివారం ఉత్సవాల ఏర్పాట్లను పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. సహృద్భావ వాతావరణంలో పరస్పర సహకారంతో శోభాయమానంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని, వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని, ప్రతి మండపం వద్ద పోలీసులను నియమిస్తామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఏఓ భూపాల్ రెడ్డి,డి.ఎస్.పి మొగులయ్య, జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప, ఇరిగేషన్ అధికారి శ్రీనివాసరావు, మత్స్య శాఖ అధికారి షకీలా భాను,విద్యుత్ శాఖ అధికారి తిరుపతిరావు, తహసిల్దార్లు, ఆర్ అండ్ బి, ఫైర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

**వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసు అనుమతి తప్పనిసరి**

**- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారా యణపేట జిల్లా పరిధిలో మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకుని నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలనుకునేవారు తప్పనిసరిగా పోలీసుశాఖ నుండి అనుమతి పొందాల ని, ఆన్లైన్ ద్వారా విగ్రహాల ఏర్పాటు కు సంబంధించిన పూర్తి సమాచారం ఆన్లైన్ ద్వారా అందించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఈ https://policeportal.tspolice. gov.in/index. htm ఆన్లైన్ లింక్‌ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, అది ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు, కమిటీ సభ్యులు పేర్లు వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం చేసే తేదీ సమయం, ప్రదేశం, ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు, అదేవిధంగా మండప నిర్వహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. నారాయణపేట జిల్లాలోని పట్టణాలలో, గ్రామాలలో నిర్వహించే గణపతి మండప నిర్వహకులు ఈ వెబ్సైట్ నందు వివరాలను పొందు పరచాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాలు కాని సందర్భంలో దగ్గర్లో ఉన్న పోలీస్టేషన్ ను సంప్రదించా లని సూచించారు.

**స్నేహ సోదర భావంతో ఉత్సవాలు జరుపుకుందాం**

**మానవపాడు, ఆగస్టు 23 (జనం సాక్షి)**
జోగులంబ గద్వాల జిల్లా ఎస్పీ తోట శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, మానవపాడు మండల కేంద్రంలోని.. స్థానిక పోలీస్ కార్యాలయంలో ఎస్సై చంద్రకాంత్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా శాంతినగర్ సిఐ టాటా బాబు హాజరై మాట్లాడారు. మండలంలోని కుల మతాలకు అతీతంగా వివిధ మతాల పెద్దమనుషులను పిలిచి పీస్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎస్సై చంద్రకాంత్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు, మిలావుద్దీన్ నబి, పండగలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని కోరారు.

**శాంతియుతంగా గణేష్,**

**మిలాద్ ఉన్నభి వేడుకలను జరుపుకోవాలి**

**- జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు**

**న్యాల్ కల్, ఆగస్టు 23, (జనం సాక్షి) :**
గణేష్ ఉత్సవ వేడుకలు శాంతియుతంగా, సామరస్యంగా, గణేష్ మండపాల్లో వివిధ సౌకర్యాలను సమకూర్చేందుకే ఉత్సవ నిర్వాహకుల నుండి ముందస్తు సమాచారాన్ని సేకరిస్తున్నట్లు జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు అన్నారు. శనివారం న్యాల్ కల్ మండలంలోని హద్నూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో.. మండలంలోని గణేష్ ఉత్సవ కమిటీ, మిలాద్ ఉన్నభి ఉత్సవ నిర్వాహకులతో.."శాంతి కమిటీ సమావేశం"ను ఏర్పాటు చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఉత్సవ నిర్వహకులు, యువకులు సమావేశానికి అధిక సంఖ్యలో హాజరయ్యారు. స్థానిక ఎస్సై డి.సుజిత్ ఆధ్వర్యంలో జరిగిన "శాంతి కమిటీ సమావేశం"లో సీఐ జక్కుల హనుమంతు ఉత్సవ నిర్వాహకులకు పలు సూచనలు ఇచ్చారు. గణేష్ ఉత్సవ నిర్వాహకులు తప్పనిసరిగా అంతర్జాలం (ఆన్ లైన్)లో దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మల్లేష్, ఈరన్న, జైపాల్ రెడ్డి, నరేష్, విష్ణు, ఆసిఫ్, షబ్బీర్ ఖాన్, సలీం, అబూబకర్, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఉత్సవ నిర్వాహకులు యువకులు పాల్గొన్నారు.

**నవరాత్రోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి**

**- వెల్దండ ఎస్ఐ కురుమూర్తి**

**వెల్దండ ఆగస్టు 23 (జనంసాక్షి) :**
గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని వెల్దండ ఎస్ఐ కురుమూర్తి అన్నారు. వెల్దండ పోలీస్ స్టేషన్ లోని మండల పరిధిలోని గ్రామాల మండపాల నిర్వహకులతో వెల్దండ గ్రామ సమీపంలో సమావేశం నిర్వహించారు. మండపాల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏఎస్ఐ జక్కులు, శ్రీనివాసులు , పోలీస్ సిబ్బంది నవీన్, తదితరులున్నారు.

**ప్రశాంతగా ఉత్సవాలు నిర్వహించాలి**

**- ఎస్ఐ వెంకటస్వామి**

**మానవపాడు, ఆగస్టు 23 (జనం సాక్షి)**
ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలని అలంపూర్ మండల ఎస్సై వెంకటస్వామి శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో మండల ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. వివిధ గ్రామాల మత పెద్దలు, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**వినాయక చవితి మండపాలకు అనుమతి తప్పనిసరి**

**- సీఐ వెంకటేశం**

**సదాశివపేట ఆగస్ట్ 23(జనం సాక్షి)**
సదాశివపేట పట్టణ, మండలంలో నిర్వహించే వినాయక చవితి మండపాలను ఏర్పాటు చేయాలనుకునే కమిటీ నిర్వాహకులు ముందుగానే పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా పొందాలని సదాశివపేట సిఐ వెంకటేశం స్పష్టం చేశారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

**వినాయక ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదు**

**రాజోలి ఎస్ఐ కె.గోకారి**

**రాజోలి, ఆగస్టు 23 (జనంసాక్షి) :** వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, నిమజ్జనం సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని రాజోలి ఎస్ఐ కె.గోకారి అన్నారు. రాజోలి పోలీస్ స్టేషన్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరిం చుకొని వివిధ స్వచ్ఛంద సంఘాల గణేష్ నిర్వాహకులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

**ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి**

**- ఏఎస్ఐ సురేంద్రబాబు**

**కృష్ణ, ఆగస్టు 23 (జనం సాక్షి):**
రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ఉన్ నబి పండుగల సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు కృష్ణ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో అన్ని మతస్తుల పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆర్గనైజర్లు ప్రజాప్రతినిధులు, మండల అధికారులతో శాంతి సమావేశం నిర్వహించి ప్రజలంతా ఉత్సవాలు శాంతియుతంగా, పరస్పర గౌరవంతో తమ పండుగలు జరుపుకోవాలని కృష్ణ ఎఎస్ ఐ సురేందర్ బాబు తెలిపారు. తాసిల్దార్ శ్రీనివాసులు ఎంపీడీవో విజయలక్ష్మి, విద్యుత్, వివిధ మండల అధికారులు, హిందూ ముస్లిం మత పెద్దలు, మాజీ సర్పంచులు,ఉత్సవ కమిటీ ఆర్గనైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# హత్యకేసు కేసును ఛేదించిన పానుగల్ పోలీసులు

**వనపర్తి డిఎస్పివెంకటేశ్వరరావు**

**తన భార్య విడిచి పెట్టడానికి కిష్టయ్య కారణమని హత్య**

**నిందితుడి అరెస్ట్ చేసిన పోలీసులు**

**వనపర్తి బ్యూరో ఆగస్టు23 జనంసాక్షి**
48 గంటల్లో హత్యకేసు కేసును పానుగల్ పోలీసులు ఛేదించారని, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు అన్నారు. కేసు వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించిన వనపర్తి డిఎస్పీ, ఎనుముల శివయ్య తండ్రి ఎనుముల కిష్టయ్య తన తండ్రి ఇంట్లో మరణించాడని, పానగల్ పోలీస్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పానుగల్ ఎస్సై కేసు నమోదు చేసి నిందితులను, అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. మరణించిన వ్యక్తి ఎనుముల కిష్టయ్య అలియాస్ కుంటి కిష్టయ్య తండ్రి గున్నయ్య, వృత్తి గొర్రెల గొర్రెల వ్యాపారం, పానగల్ మండలం. అదే గ్రామానికి చెందిన వసంతపురం రాములు తన వ్యక్తిగత కక్ష్య కారణంగా ఎనుముల కిష్టయ్య కుంటి కిష్టయ్య ను పథకం ప్రకారం హత్య చేసిన ఘటనను పోలీసులు ఛేధించారు. రాములు తన భార్య విడిచి వెళ్లడానికి కిష్టయ్య కారణమని అనుమానంతో, డబ్బులు దొంగలించి బైక్ కొనాలనె ఉద్దేశంతో కిష్టయ్యను హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు. అతని పథకం ప్రకారం 20 న రాత్రి కిష్టయ్య ఇంటిలో ఒంటరిగా నిద్రిస్తున్న సమయంలో రాములు అతని తలపై పప్పుగుత్తి తో బలంగా కొట్టి, అనంతరం గొంతు పట్టుకొని ఊపిరాడని వ్వకుండా చేసి హత్య చేశాడు. అనంతరం అతని జేబులో ఉన్న రూ.40,000 నగదును దోచుకొని, నేరంలో వాడిన పప్పుగుత్తిని కాడను ఎవరు గుర్తించకుండా మురికి కాలువలో పారవేశాడు. నిందితుడు హత్య అనంతరం వనపర్తి పట్టణంలో తిరుగుతూ రూ.6,000 ఖర్చు చేసి, మిగిలిన రూ.33,000 ను తన ఇంటిలో దాచి పెట్టాడు. ఈ శనివారం ఉదయం గ్రామంలో తిరుగుతూ ఉన్న సమయంలో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసు విచారణలో, నిందితుడు తన నేరాన్ని పంచుల సమక్షంలో ఒప్పుకొని, మిగిలిన నగదు, రక్తపు మరకలు ఉన్న బట్టలు నేరానికి ఉపయోగించిన పప్పుగుత్తి కాడను చూపించడానికి అంగీకరించాడు. ఈ నేరస్థులను పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించిన వనపర్తి సీఐ, కృష్ణయ్య, పానగల్ ఎస్సై, శ్రీనివాసులు, మరియు పోలీసు కానిస్టేబుళ్ల లను వనపర్తి




డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డు అందజేస్తామని తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో వనపర్తి సిఐ కృష్ణయ్య పానగల్ ఎస్సై శ్రీనివాసులు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మెదక్‌లో అట్టహాసంగా ఈశా గ్రామోత్సవం వేడుకలు







- అదనపు ఎస్పీ మహేందర్

**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 23 (జనం సాక్షి):** గ్రామీణ క్రీడలను నిర్వహిస్తున్నందుకు ఈషా ఫౌండేషన్‌ని ప్రశంసించిన అదనపు ఎస్పీ మహేందర్ ప్రశంసించారు. శనివారం మెదక్ లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో 17వ ఈశా గ్రామోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ మహేందర్ ఎస్ జి ఎఫ్ కార్యదర్శి ఆర్. నాగరాజు , ప్రభుత్వ ఉన్నత పాఠశాల మెదక్, ప్రధానోపాధ్యాయులు, ఎస్. మల్లేశం సంబంధిత క్రీడాకారులతో కలిసి. ముఖ్యఅతిథిగా పాల్గొని ఆటగాళ్ళను ఉత్తేజపరిచారు.

ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ గ్రామీణా ప్రాంతాల యువత కు, మహిళ లకు క్రీడలో ఆసక్తిని పెంచే లక్ష్యంగా ఈషా ఫౌండేషన్ గ్రామోత్సవ వేడుకలని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈశా ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న వాలీబాల్, త్రో బాల్ క్రీడ పోటీలలో గ్రామీణ ప్రాంతాలోని మహిళలు, యువత ఈ పోటీల్లో పాల్గొని జిల్లా స్థాయిలో గెలిచి.. ఆ తర్వాత జాతీయస్థాయిలో కూడా గెలిచి మన జిల్లా పేరు నిలబెట్టాలన్నారు. ఈశా ఫౌండేషన్ ఈరోజు నిర్వహించిన ఈ క్రీడా పోటీల్లో పురుషుల వాలీబాల్‌లో 27 జట్లు, మహిళల త్రోబాల్‌లో 7 జట్లు పాల్గొన్నాయని తెలిపారు. 2004లో సద్గురు ప్రారంభించిన ఈశా గ్రామోత్సవం, గ్రామీణ భారతదేశ స్ఫూర్తిని పునరుజ్జీవింప జేయడానికి ఉద్దేశించబడినదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఇంకా తెలంగాణలలో 22 జిల్లాలలో ఈ పోటీలు నిర్వహించ బడతాయని అన్నారు. ఆగస్టు 15 నుండి సెప్టెంబర్ 21 వరకు క్లస్టర్(జిల్లా స్థాయి), డివిజనల్(రాష్ట్ర స్థాయి), ఫైనల్(దక్షిణ భారత దేశ రాష్ట్రాల పోటీ) - 3 దశల్లో మ్యాచ్‌లు నిర్వహించబడతాయి. ప్రతీ స్థాయిలో మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లకు మెరిట్ సర్టిఫికెట్, నగదు బహుమానం ఉంటుంది. సద్గురు ఇంకా వేలాది మంది సమక్షంలో ఫైనల్ ఈవెంట్ ఈ ఏడాది సెప్టెంబర్ 21న ఈశా యోగా సెంటర్, కోయంబత్తూరులోని ఆదియోగి వద్ద జరగనుంది. విజేత జట్లకు ఈశా రిజువినేషన్ ట్రోఫీ ఇంకా నగదు బహుమతులు – వాలీబాల్ (పురుషులు): రూ. 5 లక్షలు, త్రోబాల్ (మహిళలు): రూ. 5 లక్షలు. మొత్తంగా కోటి రూపాయలకు పైగా నగదు బహుమతులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆటగాళ్ళు, ఇంకా పోటీలను చూడడానికి వచ్చిన గ్రామస్థులు అందరూ ఎంతో ఉత్సాహంగా వేడుకలో పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

**సంగారెడ్డి, ఆగస్టు 23, (జనం సాక్షి) :** గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ తెలిపారు. పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

జహీరాబాద్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న టీఎస్ 07 కేజీ 9474 నంబర్ గల ద్విచక్ర వాహనంపై ఎండు గంజాయిని తరలిస్తున్నట్లు పక్కా సమాచారంతో నిఘా వేసి అదుపులోకి తీసుకున్నామని, వారి వద్ద నుంచి 500 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

శనివారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండల పరిధిలోని కంకోల్ శివారులో గల డెక్కన్ టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీ నిర్వహించగా అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తు లు వెళ్తున్న యాక్టివా స్కూటీని పోలీసులు తనిఖీ చేయగా అందులో ఎండు గంజా యి కనిపించడంతో పోలీసులు అప్రమత్తమై స్కూటీని ఆపి తనిఖీ చేయగా గంజాయి తరలిస్తున్న మందుగుల మారుతి(24), బదన్పేట్ కాలనీ, హైదరాబాద్, మందుగుల అఖిల్(18) రచూర్, కల్వకుర్తి ప్రాంతాలకు చెందిన వారీగా పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. 500 గ్రాముల ఎండు గంజాయిని బీదర్ లోని ఇరానీ గల్లీలో గుర్తు తెలియని వ్యక్తి వద్ద కొనుగోలు చేశామని నిందితులు వివరించినట్లు ఎస్సై తెలిపారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన**

**నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ**

**జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి**



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 23 (జనంసాక్షి) :** యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి అన్నారు. శనివారం మహిళా శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా సంగారెడ్డిలోని తార డిగ్రీ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి మాట్లాడుతూ "యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. మాదకదవ్యాల దుర్వినియోగంపై అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వ మిషన్ పరివర్తన' కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలను సేవిస్తుంటే లేదా విక్రయిస్తుంటే 14446 లేదా 1098 హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారం అందించాలని తెలిపారు. అలాగే బేటీ బచావో బేటీ పడావో వంటి కార్యక్రమాలు, యువతకు కౌన్సిలింగ్ కూడా ఇవ్వడం జరుగుతోందని వివరించారు. పట్టణ సీఐ రమేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని, మత్తు పదార్థాలు వినియోగించడం, విక్రయించడం చట్టపరమైన నేరమని తెలిపారు. మాదకద్రవ్యాలు అమ్మిన, వాడిన కఠిన కారాగార శిక్షలు తప్పవు అని హెచ్చరించారు. తదనంతరం అధికారులు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై పోస్టర్లు ఆవిష్కరించారు. విద్యార్థులతో నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ప్రొహిబిషన్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్, క్రైమ్ బ్రాంచ్ అధికారి రమేష్, తార డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జగదీశ్వర్, జిల్లా ఆరోగ్య, విద్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రావు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## చేర్యాల ఎంపీడీవోను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**చేర్యాల, ఆగస్టు 23 (జనంసాక్షి) :** చేర్యాల మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో చిలుముల శ్రీనివాస్ ని చేర్యాల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు మాట్లాడుతూ.. సంక్షేమ పతకాలు అర్హులకు త్వరిత గతిన అందేలా చూడాలని పెండింగ్ లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేసేలా చూడాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగు శివ శంకర్, మొగిలి, విక్రమ్ సోంటే పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన హౌసింగ్ ఏఈ



**చేర్యాల ఆగస్టు 23 (జనంసాక్షి) :** చేర్యాల మండలంలోని కడవేరుగు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను హౌసింగ్ ఏఈ, కడవేరుగు పంచాయతీ కార్యదర్శి, కాంగ్రెస్ మండల నాయకులు తాళ్లపల్లి రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారుల దగ్గరకు వెళ్లి ఇందిరమ్మ ఇండ్లు ఏ స్థాయిలో నిర్మాణాలు ఉన్నాయని పరిశీలించారు. ఈ సందర్భంగా మండల నాయకులు తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందుతున్నాయని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆరుట్ల వినీత్, దొంగల లింగారెడ్డి, కొమ్మినేని నరేందర్, కడవేరుగు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు

**పాపన్నపేట,ఆగస్టు 23 (జనంసాక్షి)** :రైతులు తమ పంటలలో నానో యూరియాను వాడటం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి నాగమాధురి పేర్కొన్నారు. శనివారం అన్నారం గ్రామంలో బండారు ప్రభాకర్ పొలంలో వరి పంటకు నానో యూరియా వాడకంపై క్షేత్ర స్థాయిలో ప్రదర్శన నిర్వహించారు. ఒక ఎకరానికి 500 మిల్లీలీటర్ల నానో యూరియా సరిపోతుందని,ఒక బస్తా సాంప్రదాయ యూరియాకు సమానమని,దీనితో రైతులకు ఎరువుల ఖర్చు గణనీయంగా తగ్గుతుందన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు జనార్ధన్,రజిత, రైతులు ఉన్నారు.





## ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణన్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్న సుధారాణి

**మల్దకల్ ఆగస్టు 23 (జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 84 స్నాతకోత్సవంలో కే.సుధారాణి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సమక్షంలో ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణన్ చేతుల మీదుగా ఈనెల 19వ తేదీన డాక్టరేట్ పట్ట అందుకున్నారు. జోగులాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండలం యక్తాపూర్ గ్రామానికి చెందిన కే.సుధా రాణి, తల్లిదండ్రులు ఎంయేసుపు, భాగ్యమ్మలమూడో కూతురు, ఆమె మేలచెరువు గ్రామంలో ప్రాథమిక విద్య, గద్వాల్ జిల్లా కేంద్రంలో పదవ తరగతి పూర్తి చేసి రాయలసీమ యూనివర్సిటీలో డిగ్రీ, ఉస్మానియా యూనివర్సిటీ లయోలా కాలేజీలో పీజీ పూర్తి చేశారు. జెనెటిక్స్, బయోటెక్నాలజీ విభాగంలో ప్రొఫెసర్ ఏ రోజారాణి పర్యవేక్షణలో క్యారెక్టరైజేషన్ ఆఫ్ ఫైటో ఎక్స్ట్రాక్ట్ ఫర్ యాంటీ ఎపిలెప్సీ యాక్టివిటీ ఆఫ్ ఆకలిఫా ఇండికాఅనే పరిశోధన అంశంపై పరిశోధనలు చేశారు. ఈ సందర్భ ంగా కె సుధరాణి మాట్లాడుతు ఎపిలెప్సీ వ్యాధిని తగ్గించడానికి భారతదేశంలో ఉండే ఔషధ మొక్కలు ఎంతగానో దోహద పడతాయని తెలిపారు భవిష్యత్ లో ఇంకాఎపిలెప్సీ వ్యాధిపై పరిశోధనలు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగంలో స్థిరపడాలని తన లక్ష్యం అని డాక్టర్ కె సుధరాణి అన్నారు, డాక్టరేట్ సాధించడానికి తన తల్లిదండ్రులు కృషి మరువలేనిది అని డాక్టర్ కె సుధరాణి తెలిపారు. తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు సుధరాణిని అభినందించారు.

## అంగన్వాడి కేంద్రాలకు విత్తనాలు పంపిణీ



**మల్దకల్ ఆగస్టు 23 (జనంసాక్షి)**

మండల కేంద్రంలోని మల్దకల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఉన్న 21 అంగన్వాడి కేంద్రాలకు శనివారము సిడిపిఓ హేమలత విత్తనాలను పంపిణీ చేశారు.అంగన్వాడి కేంద్రాలు మూడు రకాల ఆకుకూరలు, కూరగాయల విత్తనాలను వేసి పండించాలన్నారు. న్యూట్రి గార్డెన్ కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విత్తనాలను పంపిణీ చేశారు. అదేవిధంగా గట్టు మండల మండల పరిధిలోని ఉన్న 37 అంగన్వాడి కేంద్రాలకు ట్యాబులు,సిమ్ కార్డులను అందజేశారు. శిక్షణ ఫౌండేషన్ భవిష్య భారతి ఎన్జీవో తరఫున అందజేశారు. సిడిపిఓ, సూపర్వైజర్ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యక్తి మృతికి కారణమైన మహిళ రిమాండ్

**ఊర్కొండ ఆగస్టు 23 (జనం సాక్షి)**

వృద్ధుడి మృతికి కారకురాలైన మహిళను కల్వకుర్తి కోర్టులో శనివారం హాజరు పరుచగా మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించినట్లు కల్వకుర్తి సీఐ నాగార్జున తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జమ్ముల లక్ష్మి దేవమ్మ గురువారం రాత్రి వృద్ధుడిపై దాడి చేయగా మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా నిందితురాలిని కోర్టులో హాజరు పరుచగా కల్వకుర్తి కోర్టు మేజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించారని పేర్కొన్నారు.

## గర్భిణీలలో హై రిస్క్ కేసులను ముందుగానే గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 23 (జనం సాక్షి)**



గర్భిణీలలో హైరిస్క్ కేసులను ముందుగానే గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఒంటల్‌పేట్‌లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్,వైద్యుల హాజరు,ఓపీ నమోదు, సిబ్బంది హాజరు, ప్రసవాల సంఖ్య, వ్యాక్సినేషన్ అమలు,మందుల లభ్యత తదితర అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన అన్ని వైద్య సేవలు జిల్లా స్థాయిలోనే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలని సూచించారు. డెలివరీల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు అవసరమైన మందుల నిల్వ ముందుగానే సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సిద్ధప్ప, డాక్టర్ మాధుర్య,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.18 కోట్లతో సంగారెడ్డి మున్సిపాలిటీ డంప్ యార్డ్ ఆధునీకరణ

**- కలెక్టర్,అదనపు కలెక్టర్లతో జగ్గారెడ్డి, నిర్మల సమీక్ష**



**సంగారెడ్డి టౌన్ ఆగస్టు 23 (జనం సాక్షి) :** సంగారెడ్డి మున్సిపాలిటీ డంప్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. చెత్తను సెగ్రిగెట్ చేయడానికి ఉన్న టెక్నాలజీ, డీపీఆర్ సిద్దంగా ఉంచుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించిన కలెక్టర్. డంప్ యార్డ్‌లో ఎప్పటికప్పుడు చెత్తను శుద్ధి చేసే అత్యాధునిక టెక్నాలజీ వినియోగించాలని, అందుకోసం ప్రస్తుతం అందుబాటులో ఉన్న, ఇతర మున్సిపాలిటీల్లో అమలవుతున్న పద్దతులను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించిన జగ్గారెడ్డి. హెచ్ ఎమ్ డి ఎ కమిషనర్ సర్ఫ్ రాజ్ అహ్మద్ సహకారం తో డంప్ యార్డ్ ను ఆధునీకరించేందుకు 18 కోట్లు నిధులు మంజూరు చేయిస్తానని జగ్గారెడ్డి అధికారుల కు తెలిపారు అదేవిధంగా డంప్ యార్డ్ నిర్వహణ, చెత్తను శుద్ధికరించడానికి అవసరమైన నిధులను తెచ్చేందుకు తాను కృషి చేస్తానని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను జగ్గారెడ్డి కోరారు.



## మొక్కలు నాటి పర్యావరణాన్ని కపడుదాం

**- ఉర్కొండ ఎంపిడివో కృష్ణయ్య**

**- అభయుడి ఆలయ ఆవరణలో పండ్ల మొక్కలు నాటిన అధికారులు**

**ఊర్కొండ, ఆగస్టు 23 (జనం సాక్షి)**

మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు కృషి చేయాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. శనివారం మండలంలోని ఊర్కొండ పేట అభయాంజ నేయ స్వామి వారి ఆలయ ఆవరణలో పండ్ల మొక్కలను నాటారు. మొక్కలను నాటి వాటి సంరక్షణ కొరకు పటిష్టమైన కంచె ఏర్పాటు చేయుటకు ఆలయ అధికారులకు సూచించారు. ఆలయం ఆవరణలో స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా నిర్మిస్తున్న మరుగుదొడ్ల పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసి భక్తులకు వినియోగంలోకి తీసుకొని రావాలని తెలిపారు. ఎంపీఓ లక్ష్మణ్, ఏపీవో నర్సింహా ఆలయ సిబ్బంది మారుతిరావు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో ఎమ్మెల్యే

**హాజరై దంపతులకు నూతన వస్త్రాలు అందజేసిన మేఘారెడ్డి**

**శ్రీరంగాపూర్ ఆగస్టు 23 (జనం సాక్షి)**



శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసాని పల్లె గ్రామాన్ని వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి నాగసాని పల్లె గ్రామాన్ని దత్తత గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి మొదటి గృహ ప్రవేశానికి గోవిందమ్మ భర్త కురుమయ్య గృహప్రవేశానికి హాజరై వారికి పెద్దింటి అన్నగా వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి నూతన వస్త్రాలను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ గృహాలను కేటాయించారు. మన నియోజకవర్గానికి అవస రమైతే అదనంగా ఇంకా వెయ్యి ఇళ్లను కూడా మన గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడి మూడు సంవత్సరాలు ఏ గ్రామంలో కూడా నిరుపేద మహిళలకు గుడిసెలు లేకుండా ప్రతి మహిళకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించాలని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని, ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇంటి మంజూరు చేయించడం నా బాధ్యతా అన్నారు.

జానంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇమ్రాన్ అనారోగ్యంతో ఉన్న విషయము తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి ఇమ్రాన్‌ను పరామర్శించి మెరుగైన వైద్యము చేయించుకోవాలని సూచించారు. వైద్యానికి అవసరమైన నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జానంపేట గ్రామానికి చెందిన ఆంధ్రప్రభ రిపోర్టర్ గుంటి వేణు గోపాల్ మాతృమూర్తి మరణించిన విష యాన్ని తెలుపగా వారి ఇంటికెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు గౌని ప్రమోదిని రెడ్డి పాండేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు విజయ్ వర్ధన్ రెడ్డి, జీ యుగంధర్ రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, బిరం రాజశేఖర్ రెడ్డి, ఈశ్వరయ్య, మహేశ్వర్ రెడ్డి పి రాజా గౌడ్, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.